జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 02 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 116 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పాస్‌పోర్ట్‌లో భారీ మార్పులు

అందుబాటులోకి ఇ-పాస్‌పోర్ట్ సేవలు

న్యూఢిల్లీ,జూలై 1 :
చాలామంది విదేశీ పర్యటనలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా కొంతమంది విదేశాల్లోనే ఉద్యోగాలు చేస్తూ

మిగతా1 2లో..

## దేశ ఆర్థిక ముఖచిత్రానికి జీఎస్‌టీ కొత్త రూపు

- ఆర్థికాభివృద్ధికి శక్తివంతమైన ఇంజిన్‌లా జీఎస్‌టీ
- జీఎస్‌టీ 8వ వార్షికోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,జూలై 1(ప్రజాజ్యోతి): భారత ఆర్థిక వ్యవస్థలో వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) మైలురాయి లాంటి సంస్కరణ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

మిగతా 2లో..



# సమగ్ర దర్యాప్తు చేయండి

పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్

- ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి
- ఇకముదు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
- గతంఓ ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి
- సిగాచీ యాజమాన్యంపై సిఎం రేవంత్ మండిపాటు
- ప్రమాదస్థలిని పరిశీలించి అధికారులతో సమీక్ష
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ప్రకటన



సంగారెడ్డి,జూలై1:
పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి

మిగతా 2 లో..

## శవాల ముద్దలు.. ఆర్తనాథాలు

- పాశమైలారంలో అరణ్య రోదన
- గంట గంటకూ మృతుల సంఖ్య
- పేలుడు ఘటనలో 42 మంది మృతి
- లభించని మరో 27 మంది ఆచూకీ
- విషమంగా 12 మంది పరిస్థితి
- సహాయ చర్యల్లో శ్రమిస్తున్న సిబ్బంది

హైదరాబాద్,జూలై 1 :
పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియాలోని పాశమైలారంలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలిన ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో 42 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మరో 27 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదని కలెక్టర్ అన్నారు. ఇంకా 12 మంది పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులకు తీవ్రమైన కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోతున్నారు.

మిగతా 2 లో..

గోదావరి నదీ జలాల ఒప్పందం లో వరద నీటి లేదా అదనపు నీటి గురించి ప్రస్తావన లేదని, ఆంధ్రప్రదేశ్ ఈ ప్రాజెక్ట్‌ను ఆధారం చేసుకుని తెలంగాణ హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2016లో కేసీఆర్, హరీష్ రావు చేసుకున్న ఒప్పందాలతోనే బనకచర్ల ప్రాజెక్టుకు పునాది వేశారని ఇది గోదావరి జలాలను రాయలసీమకు తరలించే ప్రయత్నంగా ఉందని విమర్శించారు.కేసీఆర్‌ను "శకుని మామ"గా, హరీష్ రావును "శనీశ్వరుడు"గా అభివర్ణించారు, ఈ ఇద్దరి నిర్ణయాలు తెలంగాణకు అన్యాయం చేశాయని ఆరోపించారు.

# జలాల విషయంలో రాజీపడేది లేదు

- తెలంగాణకు మరణశాసనం రాసిన కేసీఆర్, హరీష్‌రావు
- గోదావరి మిగులు జలాలపై ఏపీకి అనుకూలంగా నిర్ణయం
- రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం
- కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కేసీఆర్
- అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి
- ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ క్షుద్రపూజలు చేస్తున్నారు
- చంద్రబాబును భూతంగా చూపించడానికి పూజలు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- కేసీఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం
- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



హైదరాబాద్,జూలై 1 :
తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు.

మిగతా 2 లో..



## తెరుచుకున్న బాబ్లీ గేట్లు..

- శ్రీరామ్ సాగర్ వైపు గోదావరి పరుగులు
- బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తిన మహారాష్ట్ర
- తెలంగాణలో జోరు వానలు..
- నగరంలో జోరువానతో రోడ్లన్నీ జలమయం
- ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డ వాహనదారులు
- శ్రీశైలంకు పోటెత్తుతున్న వరద
- లక్షా 60వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల
- మరో 3 రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి):
మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు నీటిని మంగళవారం సీడబ్ల్యూసీ పర్యవేక్షణలో ఇరు రాష్ట్రాల అధికారులు తెరిచారు. ఈ ప్రాజెక్టులో మొత్తం 14 గేట్లు నిర్మించారు. ప్రస్తుతం 1,064

మిగతా 2 లో..



# ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

- పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం
- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జూలై 1(ప్రజాజ్యోతి):
పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన- అభివృద్ధి-ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025,

మిగతా 12 లో..

## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి):
ఆషాఢ మాస బోనాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణ వేడుకకు జంట నగరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వేద మంత్రోచ్ఛరణాల నడుమ అమ్మవారి కల్యాణం జరిపించారు. కల్యాణం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరిగాయి.

మిగతా 12 లో..



## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

హైదరాబాద్,జూలై1(ప్రజాజ్యోతి):
ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు

మిగతా 12 లో..

# అందరం కలిసికట్టుగా పనిచేద్దాం

ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి..

- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- బిజెపిలో పాత, కొత్త భేదం లేదు
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత, మహిళలు పార్టీలోకి రావాలి
- కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం
- బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు
- బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఏకగ్రీవం!

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి):
ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా

మిగతా 12 లో..



## తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా సమాయత్తం

- సీఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
- లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచన



హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ – 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారీలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర

మిగతా 12 లో..

# సంపాదకీయం

## పాశమైలారానికి ఎవరు బాధ్యులు?

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. ప్రొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు... రోజులాగే డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే విధుల్లో పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్లలో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాథలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధిలేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవిలో లక్షణంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి...వాటిని సక్రమంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం లేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఘాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతుందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బీజేపీ అధ్యక్షుడు ఎవరు..బీసీయా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బీసీలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాలి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీకరమారింది. ఇక అక్కడ కార్మికులకే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం అనంతలోకాలకు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైనా ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్ణంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమ నిర్వాహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అందుకు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులను మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్తాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖ్రీ చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

# సమగ్ర దర్యాప్తు చేయండి

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో



చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా తీవ్రంగా గాయపడి ఎలాంటి పని చేసుకోలేని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి, తిరిగి పనిచేసుకోగలిగే వారికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గురుకులాలో సీట్ల గురించి మాట్లాడాలని అధికారులకు సూచించామని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం తరఫున వైద్యం అందించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు.

సిగాచి ఫ్యాక్టరీ ప్రమాదాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీ యాజమాన్యం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళవారం మంత్రులు, అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్.. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఇన్ని ప్రాణాలను బలిగొన్న ప్రమాదం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైర్, హైడ్రా, డిజాస్టర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనలో ఎలాంటి సహాయక చర్యలు తీసుకోవాలో ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో అధికారిక సమాచారం ప్రకారం 36 మంది చనిపోయారని సీఎం రేవంత్ తెలిపారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది ఉన్నారని, 58 మంది వివరాలు అధికారుల దృష్టిలోకి వచ్చాయని, మిగతా వారు శిథిలాల కింద ఉన్నారా లేక భయంతో టచ్ లోకి రాలేదా అనేది స్పష్టంగా తెలియదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలన సిద్ధం చేస్తామని చెప్పారు. ఘటనలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని.. ప్రాథమిక సమాచారం తర్వాత ప్రమాదపై పూర్తి వివరాలు చెబుతామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలను భవిష్యత్ లో జరగకుండా ఉండేందుకు.. ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ చెప్పారు.

# శవాల ముద్దలు.. ఆర్తనాథాలు

మొదటిపేజీ తరువాయి..

శిథిలాల కింద మరికొందరు చిక్కుకొన్నారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ చరిత్రలోనే పెను ప్రమాదంలో పాశమైలారం ఘటన ఒకటిగా చెబుతున్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యూలోజ్ అనే ఔషధాన్ని తయారు చేస్తారు. దీని తయారీకి తీసుకొచ్చిన డ్రయ్యర్స్ పేలుడే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. డ్రయ్యర్ సరిగా క్లీన్ చేయకపోవడం, ఉష్ణోగ్రత అదుపులోకి రాకపోవడంతో పేలుడు జరిగిందని అధికారులు చెబుతున్నారు. పేలుడు సమయంలో ఏకంగా 700–800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే అక్కడ పనిచేస్తున్న వారిలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. ప్రమాద తీవ్రతకు పరిశ్రమ భవనంలో 14 అంగుళాల మందంతో ఉన్న ప్లింత్‌బీమ్‌లు సైతం విరిగి, కుప్ప కూలిపోవడంతో నష్టతీవ్రత పెరిగింది. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్ క్వాలిటీ కంట్రోల్ విభాగం నుంచి కిందికి దిగుతున్న సమయంలోనే పేలుడు జరగడంతో ఆయన మృతదేహం 50 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు.కాలిపోయిన మృతదేహాలు..హాహాకారాలు చేస్తున్న క్షతగాత్రులు.. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ బయటపడుతున్న శవాలు… తమ వారికోసం బాధితుల ఆర్తనాదాలతో పరిశ్రమ చుట్టుపక్కల భీతావహ వాతావరణ నెలకొంది. స్ప్రేయర్ డ్రయ్యర్ పేలగానే దానికి సమీపంలో పనిచేస్తున్న కార్మికులు ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే కాలిపోయారు. రియాక్టర్‌కు ముడి పదార్థాన్ని తీసుకొచ్చే పైపులైన్లు, తయారైన పదార్థాన్ని నిల్వ చేసేందుకు వాడే పైపులు కూడా కరిగిపోయినట్లు సహాయ చర్యల్లో పాల్గొన్న సిబ్బంది చెబుతున్నారు. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. బరువైన పైపులు, సిమెంటు బీమ్‌లు, ఇనుప గడ్డర్లను క్రేన్లతో తొలగించడానికే చాలా సమయం పడుతోంది. కాలిపోయిన మృతదేహాల నుంచి వస్తున్న కమురు వాసన, రసాయనాల దుర్గంధం కలిసి ఆ ప్రాంతంలో ముక్కుపుటాలు అదురుతున్నాయి. మృతదేహాలను గుర్తుపట్టడానికి డీఎన్ఏ పరీక్షలే దిక్కని వైద్యులు చెబుతున్నారు. ఇక్కడ చనిపోయిన వారిని..వారివారి కుటుంబ సభ్యుల డీఎన్ఏలతో పోల్చిచూసి గుర్తించాల్సి ఉంటుంది.

గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న సిగాచీ సంస్థకు తెలంగాణ, మహారాష్ట్రల్లో పరిశ్రమలు ఉన్నాయి. పాశమైలారం పారిశ్రామికవాడలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఔషధ తయారీ పరిశ్రమ ఉంది. ఇక్కడ ముడి సరకును శుద్ధి చేసి మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే ఔషధాన్ని తయారు చేస్తారు. దీన్ని వివిధ ఔషధ తయారీ సంస్థలకు విక్రయిస్తారు. ఈ పరిశ్రమలో నాలుగు బ్లాకులున్నాయి. సెక్యూరిటీ బ్లాక్ వెనకవైపు ప్రొడక్షన్ విభాగముంది. ఇక్కడే ఔషధం తయారీ జరుగుతుంది. దీనికి పైఅంతస్తులో క్వాలిటీ కంట్రోల్, అడ్మిన్ విభాగాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 189 మంది సిబ్బంది పని చేస్తుంటారు. వీరిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారు. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సిబ్బంది అంతా యథావిధిగా విధులకు హాజరయ్యారు. ముడి సరకును శుద్ధి చేసేందుకు స్ప్రేయర్ డ్రయ్యర్‌ను ఉ



పయోగిస్తారు. స్ప్రేయర్ డ్రయ్యర్‌లో జరిగే రసాయన మిశ్రమ ప్రక్రియతో ఉష్ణోగ్రత అనూహ్యంగా పెరుగుతుంది. దాన్ని ఎప్పటికప్పుడు స్థిరీకరించేందుకు బ్లో ఎయిర్ హ్యాండ్లర్లను ఉపయోగిస్తారు. గాలిని పీల్చుకొని వదలడంతో వీటిలో దుమ్ము పేరుకుంటుంది. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి. లేకుంటే స్ప్రేయర్ డ్రయ్యర్ పనితీరు మందగిస్తుంది. బ్లో ఎయిర్ హ్యాండ్లర్‌ను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం కారణంగా దుమ్ము పేరుకుందని, అందుకే డ్రయ్యర్‌లో ఉష్ణోగ్రత అదుపులోకి రాకపోవడంతో పేలుడుకు దారితీసి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు పరిశ్రమల శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. అలానే స్ప్రేయర్ డ్రయ్యర్‌లో ముడి ఔషధాన్ని శుద్ధి చేయడానికి హైడ్రోజన్ పెరాక్సైడ్ వాడుతుంటారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, పేలుడుకు ఇది కూడా కారణమై ఉండవచ్చునేది మరో వాదన వినిపిస్తోంది.

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆరు మంది సభ్యులుగా ఉన్నారు. కమిటీ 7 రోజుల్లోపు తన ప్రాథమిక రిపోర్టును..నెలరోజుల లోపు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వనుంది.

# పాస్‌పోర్ట్‌లో భారీ మార్పులు

మొదటిపేజీ తరువాయి..

ఉంటారు. భారత్ నుంచి ఇతర దేశాలకు వెళ్లే సమయంలో తప్పకుండా ప్రతి ఒక్కరికి పాస్‌పోర్ట్ ఉంటం అవసరం. పాస్‌పోర్ట్ ఉంటేనే ఒక దేశం నుంచి మరొక దేశానికి ప్రయాణించవచ్చు. ఇకనుంచి పాస్పోర్ట్ తీసుకునే వారికి భారత ప్రభుత్వం అద్భుతమైన శుభవార్త తీసుకువచ్చింది. ఎప్పటినుంచో అందరూ ఎదురు చూస్తున్న ఇ-పాస్‌పోర్ట్‌లను ప్రవేశపెట్టింది. అయితే దీనిని అప్లై చేసుకోవడం ఇప్పుడు మరింత సులభతరం అయింది. ఇ-పాస్‌పోర్ట్‌లో భాగంగా అన్ని రకాల వ్యక్తిగత వివరాలు డిజిటలైజేషన్ కాబోతున్నాయి. దీని ద్వారా విదేశీ ప్రయాణాలు మరింత సురక్షితమవుతాయని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ పాస్‌పోర్ట్ అనేది చూడడానికి గతంలో ఉన్న పాస్‌పోర్ట్‌లాగే కనిపించినప్పటికీ.. ఇందులో ఒక ప్రత్యేకమైన చిప్ సెటప్ ఉంటుంది. ఈ-పాస్‌పోర్ట్ డిజైన్ వివరాల్లోకి వెళితే.. ఇది చూడడానికి పాత దానిలా కనిపించినప్పటికీ.. ఇందులో స్పెషల్‌గా చిన్న మైక్రోచిప్ ఉంటుంది. వ్యక్తిగత సమాచారాన్ని ఈ చిన్న చిప్ సెటప్‌లోనే స్టోర్ చేస్తారు. అంతేకాకుండా ఈ-పాస్‌పోర్ట్‌లో కొన్ని ప్రత్యేకమైన ఫీచర్స్ కూడా అందుబాటులో ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ-పాస్‌పోర్ట్‌లో వచ్చిన మార్పుల వివరాల్లోకి వెళితే.. ఇందులో ప్రత్యేకమైన బయోమెట్రిక్ డేటా సెటప్ ఉంటుంది. ఇది ఎక్కడికైనా వెళ్ళినప్పుడు చాలా ఉపయోగపడుతుంది. డైరెక్ట్‌గా కళ్ళతో పాటు ముఖాన్ని స్కాన్‌తో ఎయిర్పోర్ట్లో అన్ని రకాల ప్రాసెస్‌లకు సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఈ ప్రత్యేకమైన ఈ ఈ-పాస్‌పోర్ట్‌లో భాగంగా స్పెషల్ ఫింగర్ ప్రింట్ బయోమెట్రిక్ కూడా ఉంటుంది. వ్యక్తిగత సమాచారం కూడా పాస్పోర్ట్ పై రాకుండా అమర్చిన చిప్ సెట్ లో సురక్షితంగా ఉంటుంది. ఇక ఇ-పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియ చాలా సులభతరమైంది.. ఇప్పటికే పాత పాస్‌పోర్ట్ ఉన్నవారు కూడా ఇ-పాస్‌పోర్ట్ అప్లై చేసుకోవచ్చు. అయితే ఇప్పుడే ఈ ఇ-పాస్‌పోర్ట్‌ను ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించలేదు. ప్రభుత్వం త్వరలోనే ఇ-పాస్‌పోర్ట్ ప్రక్రియను దేశవ్యాప్తంగా విస్తరించబోతున్నట్లు తెలిపింది.

# దేశ ఆర్థిక ముఖచిత్రానికి జీఎస్‌టీ కొత్త రూపు

మొదటిపేజీ తరువాయి..

జీఎస్‌టీ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఎక్స్‌లో పోస్ట్ చేసిన మోదీ భారత ఆర్థిక ముఖచిత్రానికి వస్తు,సేవల పన్ను కొత్త రూపు ఇచ్చిందని అన్నారు. జీఎస్టీ– చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు భారం తగ్గించి, వ్యాపారం సులభతరం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి జీఎస్‌టీ శక్తివంతమైన ఇంజిన్‌లా పనిచేస్తోందని మోదీ కొనియాడారు. భారత మార్కెట్‌ను ఏకీకృతం చేసి రాష్ట్రాలను సమాన భాగస్వామ్యులను చేస్తూ నిజమైన సమాఖ్య వ్యవస్థకు అద్దంపడుతోందని చెప్పారు. మరోవైపు 'ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి క్రూరమైన సాధనం– జీఎస్‌టీ' అని రాహుల్ గాంధీ విమర్శించారు. 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ అని వాగ్దానం చేశారని, కానీ ఆ స్థానంలో 900 సార్లు సవరించిన ఐదు శ్లాబుల పన్ను విధానం వచ్చింది. కారామెల్ పాప్‌కార్న్ నుంచి క్రీమ్ బన్స్ వరకు అన్ని పన్నుల వలలో చిక్కుకున్నాయి. పన్ను విధానం పెద్ద కార్పొరేట్స్‌కే మేలు చేసింది. ఎందుకంటే వాటిలో ఉన్న లొసుగులను చెప్పగలిగే అకౌంటెంట్స్ వారి దగ్గర ఉంటారు. కానీ, చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఈ, సాధారణ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్‌టీ పోర్టల్ సైతం ప్రజలను వేధించే అంశంగానే మారింది. ఇక భారత్‌లో ఎక్కువ ఉపాధిని కల్పించే ఎంఎస్ఎంఈలు ఎక్కువగా నష్టపోతున్నాయి. జీఎస్‌టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 18 లక్షలకు పైగా వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఇప్పుడు ప్రజలు టీ నుంచి ఆరోగ్య బీమా వరకు ప్రతిదానిపై జీఎస్‌టీ చెల్లిస్తున్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు మాత్రం ఏటా రూ.లక్ష కోట్లకు పైగా పన్ను మినహాయింపులు పొందుతున్నాయి' అని రాహుల్ గాంధీ విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌ను కావాలనే జీఎస్‌టీ పరిధిలోకి తేలేదని, దీని వల్ల రైతులు, రవాణా వ్యాపారులు, సాధారణ ప్రజలు నష్టపోతున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలపై పగతో జీఎస్‌టీ బాకీలను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. మోదీ ప్రభుత్వ సమాఖ్య వ్యతిరేక ఎజెండాకు ఇది నిదర్శనమని ఆరోపించారు. జీఎస్‌టీని ఓ దూరదృష్టి గల ఆలోచనగా యూపీఏ ప్రభుత్వమే మొదలుపెట్టిందని అన్నారు. దాని లక్ష్యం భారతదేశ మార్కెట్లను ఏకీకృతం చేయడం, పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడమేనని చెప్పారు. కానీ, తగిన విధంగా అమలు చేయకపోవడం, రాజకీయ పక్షపాతం, అధికారం దుర్వినియోగం వల్ల ఈ ఆలోచన వక్రీకరించబడిందని చెప్పారు. జీఎస్‌టీ ప్రజలకోసం ఉండాలి, వ్యాపారానికి అనుకూలంగా ఉండాలి. నిజమైన సమాఖ్య స్ఫూర్తితో అమలులోకి రావాలని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## జలాల విషయంలో
# రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్దాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తె ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు. కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది.

# తెరుచుకున్న బాబ్లీ గేట్లు..

మొదటిపేజీ తరువాయి..

అడుగుల వద్ద నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. బాబ్లీ గేట్లు తెరుచుకోవడంతో రైతులు, మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నీటి ప్రవాహం పెరగనున్న క్రమంలో నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, జాలర్లు, అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.మహరాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై తెలంగాణకు ఎగువన బాబ్లీ వద్ద 2013లో ఆనకట్ట నిర్మించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జులై 1న ప్రాజెక్టు 14 గేట్లు ఎత్తి అక్టోబర్ 28 వరకు నదీ ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా తెరిచి ఉంచుతుంది. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద నీరు రాష్ట్రంలోకి ప్రవేశించే గోదావరి దిగువన ఉన్న శ్రీరామసాగర్ ప్రాజెక్టు వైపు ప్రవహిస్తుంది. నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే, జీహెచ్ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి.



మరోవైపు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులకు ఫ్లోటింగ్ మరింత పెరగనుంది. ఇప్పటికే జూరాల ప్రాజెక్ట్ నిండటంతో… లక్షా 60వేల క్యూసెక్కుల నీటిని దిగువకు రిలీజ్ చేస్తున్నారు. దాదాపు 14 గేట్లు ఓపెన్ చేసిన అధికారులు…11యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు. తుంగభద్ర నుంచి కూడా శ్రీశైలంకు వరద మొదలవ్వనుంది. ఇదిలా ఉంటే జూరాల నుంచి శ్రీశైలంకు లక్షా 85వేల క్యూసెక్కుల వదర వచ్చి చేరుతోంది. దీంతో శ్రీశైలం.. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా… ప్రస్తుతం 872 అడుగులకు చేరింది. వరద ఇలాగే కొనసాగితే…వచ్చేవారం శ్రీశైలం గేట్లు ఓపెన్ చేసే అవకాశం ఉందని అధికారులు చేబుతున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి నిల్వ : 215.7080 టీఎంసీ ఉంది. ప్రస్తుతం : 160.5282 టీఎంసీల నీళ్లున్నాయి. కుడి,ఎడమ విద్యుత్ కేంద్రాలలో ఇంకా విద్యుత్ ఉత్పత్తి మళ్లీ స్టార్ట్ చేయలేదు. గత నెలలో ఇదే సమయంలో శ్రీశైలం ప్రాజెక్ట్ లో 857 అడుగులు ఉంది. ప్రస్తుతం కర్ణాటక సహా కృష్ణ పరివాహక ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలుకు శ్రీశైలం మరో వారం రోజుల్లో నిండే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో శ్రీశైలం గేట్లను వచ్చే వారం ఓపెన్ చేసి నాగార్జున సాగర్ కు వదలనున్నారు. మొత్తంగా శ్రీశైలం పరివాహక ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలు తోడు కానున్నాయి. మరోవైపు శ్రీశైలం డ్యామ్ గేట్లు ఓపెన్ చేస్తే హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ చుట్టుపక్కల నుంచి వేలాది మంది పర్యాటకులు శ్రీశైలంకు పోటేత్తే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# గురువుల్ని ఎప్పటికీ మర్చిపోలేరు

- ఉద్యోగ జీవితం ఎంతో ఆనందదాయకం
- ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనది
- గురువులను సన్మానించడం గొప్ప అవకాశం
- జిల్లా విద్యాధికారి రామారావు






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 1, (ప్రజాజ్యోతి) :** ఈరోజు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ తరపున జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పి. రామారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా పదవి విరమణ పొందుతున్న గురువులు ఒక్కొక్కరికి నమస్కారాలు తెలియజేసారు. గురువు ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరితోనైనా గౌరవించబడతారన్నారు. జీవితంలో విద్యా బుద్ధులు చెప్పిన గురువులను విద్యార్థులు ఎప్పటికీ మర్చిపోలేరని ఆయన సూచించారు. మీ ఉద్యోగ జీవితంలో పిల్లలతో గడపడం వల్ల మీ ఆరోగ్యం ఎటువంటి వ్యాధులు లేకుండా ఎంతో చక్కగా ఉందని ఆయన తెలియజేశారు. ఉద్యోగంలో చేరిన ఆనందం ఎంతో వర్ణనాతీతం అని అంతటి ఆనందాన్ని ఉద్యోగ జీవితంలో మీరు పొందారని, అదే విధంగా పదవీ విరమణ రోజు, తరువాత కూడా అంతే ఆనందంతో ఉండాలని సూచించారు. గురువులను విద్యాశాఖ ద్వారా సన్మానించడం మాకు వచ్చిన ఒక గొప్ప అవకాశం అని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తారని, గురువులు ఎంతో కష్టపడి విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసి, వారి భవిష్యత్తుకు బాటలు వేసి, భావి భారత పౌరులను తయారుచేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ అనంతరం తెలుసుకోవలసిన పెన్షన్ సంబంధిత వివరాలు వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గంగాధర్, రాజేశ్వర్, దేవన్న, శ్రీనివాస్, రాజశంకర్, ప్రభాకర్, విజయ వాణి లతో పాటు, విద్యాశాఖలో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న జిల్లా విద్యాశాఖ సీనియర్ సహాయకులు పోశెట్టి గారిని కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్, విద్యా శాఖ పర్యవేక్షకులు వెంకటరమణ, శ్రావణి, విద్యాశాఖ సమన్వయకర్తలు సలోమికరుణ, ప్రవీణ్ కుమార్, నర్సయ్య, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయ సంఘ నేత బి.వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్లు మహేశ్, మూర్తి, మాధురి, జూనియర్ అసిస్టెంట్లు ప్రసన్న, విద్యాశాఖ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్ గోడ ప్రతుల ఆవిష్కరణ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 1, (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం సాయంత్రం తన చాంబర్లో విద్యాశాఖ అధికారులతో కలిసి నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్ (ఎన్ఎస్ పిసి) గోడప్రతులను జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు పర్యావరణ పరిరక్షణకు సంబంధించి జిల్లా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించ బడతాయని తెలిపారు. ఫలితాలు ఆగస్టు 30 తేదీన విడుదల చేయబడతాయన్నారు. విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులందరినీ ఈ ఎన్ఎస్ పిసి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, సైన్స్ అధికారి వినోద్, ఎన్ జి సి జిల్లా సమన్వయకర్త మోహన్ రావు, జిల్లా సమన్వయ కర్త నర్సయ్య, ఎస్టియు రాష్ట్ర బాధ్యులు గజేందర్, జిల్లా బాధ్యులు భూమన్న యాదవ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణానికి నిధుల మంజూరు

- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 1, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా లోని ముథోల్ నియోజకవర్గంలో గల పలు దేవాలయాల నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. నిర్మల్ జిల్లాలోని పల్సి గ్రామంలో దత్తాత్రి టెంపుల్ కి 12 లక్షలు, కుంటాల మండలంలోని ఓల శివాలయ నిర్మాణానికి 7 లక్షల రూపాయలు, కుంటాల మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయానికి 15 లక్షల రూపాయల నిధులు, తానూర్ మండలంలోని బేల్ తరోడా హనుమాన్ మందిర్ కు ఫేజ్ వన్ లో 15 లక్షల రూపాయలు, కుంసర గ్రామంలో శివాలయ నిర్మాణానికి ఫేజ్ వన్ లో 25 లక్షలు రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.మొత్తం 84 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఎంఎల్ఏ పటేల్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే







**కొమురం భీం జిల్లా ప్రతినిధి జులై 01 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి తో కలిసి మొక్కలు నాటారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజసిద్ధమైన వాతావరణాన్ని అందించేందుకు, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కాలుష్యాన్ని నియంత్రించేందుకు చెట్లను కాపాడుకోవాలని తెలిపారు ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మితో కలిసి మొక్కలు నాటారు కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## వైద్యుల సేవలు మరువలేనివి తాసిల్దార్ సుజాత వెల్లడి

- లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా డాక్టర్ల దినోత్సవం



**ఖానాపూర్ జూలై 1(ప్రజాజ్యోతి) :** సమాజంలో వైద్యుల సేవలు మరువలేనివని డాక్టర్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల తాసిల్దార్ సుజాత అన్నారు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆద్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అధ్యక్షుడు వెంకట స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ సుజాత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ మాధవ్, డాక్టర్ సువర్ణా రెడ్డి తో పాటు 10 మంది ప్రభుత్వ వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రాఛమల్ల రాజశేఖర్, కోశాధికారి పీసర రాంఛందర్, డి.సి.లు కారింగుల వెంకటేశ్వర్లు, కొండాడి శ్రీనివాస్ రావు, డైరెక్టరీ మహాజన్ జితెందర్ ఆసుపత్రి సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ పాఠశాలల పరిశీలన పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి




**ఖానాపూర్ జూలై 1(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ లో గల హైస్కూల్ ప్రైమరి స్కూల్ల భవనాల పరిసరాలను మండల పంచాయతీ అధికారిచిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో పలువురు పరిశీలించారు పాఠశాల భవనాల్లోని కిచెన్ టాయిలెట్ లతోపాటు గదుల్లో పారిశుభ్రతను తనిఖీ చేశారు వర్షాకాలం దృశ్య విద్యార్థుల భోజనాలతో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంటేనే ఫుట్ పాయిజన్ తో పాటు ఇతర వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని సూచించారు ఈ సందర్భంగా వంట మనుషులను విచారించి పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు రెండు పాఠశాలల సిబ్బందితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ పంచాయతీ కార్యదర్శి కల్పన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేందర్ రావు గ్రామ విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం వరదలు రాకుండా మున్సిపల్, అటవీ శాఖల చర్యలు




**ఖానాపూర్ జూలై 1 (ప్రజాజ్యోతి) :** రానున్న వర్షాకాలంలో గతేడు సమస్యలు తలెత్తకుండా ఖానాపూర్ పట్టణంలోని జెకె నగర్ కాలనీ వాసులతోపాటు తాజా మాజీ చైర్మన్ రాజుర సత్యంతో పాటు మున్సిపల్, అటవీశాఖ అధికారులు కాలనీకి పైన ఉన్న అటవీ ప్రాంతాల్లో వరద నీరు రాకుండా ఉండేందుకు ఆయాచోట్ల పరిశీలించారు గత సంవత్సరం అడవి ప్రాంతంలో సంపులు ఏర్పాటు కాలువల వల్ల కాలనీలోకి తక్కువ నీటి ప్రవాహం వచ్చిందని ఈ ఏడు కూడా పగడ్బందీ చర్యలు తీసుకొని వరద ముప్పు కాలనీకి రాకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ కిరణకుమార్ ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎఫ్ ఎస్ ఓ రవిందర్ ఎఫ్ బి ఓ నరేందర్ మున్సిపాలిటీ అధికారి ఫిరోజ్ కాలనీవాసులు రాములు రమణ తోట రవీ సట్టం సాయి లతోపాటు మున్సిపల్ సిబ్బంది అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ నాలుగవ మహాసభ కరపత్రం విడుదల



**ఖానాపూర్ జూలై 1(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో కామ్రేడ్ కలకుంట రవి సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షతన జులై 6 వ న జరుగు సిపిఐ నిర్మల్ జిల్లా 4 వ మహాసభల కరపత్రం మంగళవారం విడుదల చేశారు ఈ కార్యక్రమానికి కామ్రేడ్ ఎస్ విలాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ ఎన్ రెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు కామ్రేడ్ భూక్యా రమేష్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో సిపిఐతొ పాటు ప్రజాసంఘాలు బలోపేతానికి కృషి చేయాలన్నారు ఈ మహాసభలకు కామ్రేడ్ కూనం నేని సాంబా శివ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ సభ్యులుకామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారని అన్నారు ఉదయం. 10.30 గంటలకు గాంధీ పార్క్ నుంచి ర్యాలీకి అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ప్రతినిధుల మహా సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్. చిలకూరి ఇస్తరి సిపిఐ ఖానాపూర్ మండల సహాయ కార్యదర్శి, కడు కుంట్ల నర్సిములు, సొరపాక రాజన్న, సొరపాక లక్ష్మణ్, భీమన్నా, పిట్టల భీమేష్, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట గ్రామపంచాయతీకి వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 01 ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రం లోని రాజంపేట గ్రామపంచాయతీకి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ రాజంపేట గ్రామపంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడే సమయంలో రాజంపేటను 10 వార్డులతో నూతన గ్రామపంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో 1 వేయి 750 మంది జనాభా ఉన్నారని, పారిశుధ్య సిబ్బందిని ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి కేటాయించాలని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు రాజంపేట గ్రామపంచాయతీలో ప్రతిరోజు తడి, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అంతర్గత రహదారులు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. రాజంపేట గ్రామపంచాయతీకి ట్రాక్టర్ చెత్తను తరలించే ట్రాలీలు అందించాలని వీధి దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షాకాలం అయినందున ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అవసరమైన ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ మందులను పిచికారి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ మున్సిపల్ కమిషనర్ గజానంద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మున్సిపాలిటీ గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మండల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సంధ్యారాణి



**ఖానాపూర్ జూలై 1 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణం లోని మండల విద్యా వనరుల కేంద్రంలో కొత్త ఎంఈఓగా గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి బాధ్యతలు స్వీకరిం చారు ఇదివరలో పనిచేసిన అంకం ప్రేమ్ సాగర్ స్థానంలో కొత్త ఎంఈఓగా నియమితులయ్యారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఘనంగా మాజీ తాజా ఎంఈఓల ఇద్దర్నీ సన్మానించారు.

## ఐసిడిఎస్ ఆషాడం గోరింటాకు సందడిలో అంగన్వాడీలు



**ఖానాపూర్ జూలై 1 (ప్రజాజ్యోతి) :** మహిళలకు అత్యంత ఇష్టమైన మాసం ఆషాడం కాగా ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఐసిడిఎస్ కార్యాలయంలొ గోరింటాకు సంబరాలు అంగన్వాడి టీచర్లు జరుపుకున్నారు ఈ కార్యక్రమం మంగళ గౌరీ మంగళవారం తో కూడుకున్న ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ దీన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్యామల రజిని ప్రభావతి ఆధ్వర్యంలో ఖానాపూర్ అంగన్వాడి టీచర్లు సరోజ విజయలక్ష్మి వరలక్ష్మి చందు రాణి సరళ పలువురు అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ వైద్య దినోత్సవ వేడుకలు




**దండేపల్లి, జూలై 01(ప్రజాజ్యోతి) :** జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా మంగళవారం దండేపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేస్తున్న డాక్టర్ సతీష్,డాక్టర్ వంశీ కృష్ణ లకు సన్మానం చేసి, ఆసుపత్రిలో వైద్య సేవలందుకుంటున్న వారికి పాలు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి గడ్డం రాంచందర్ మాట్లాడుతూ రోగాలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ని సన్మానించు కోవడం సంతోషంగా ఉందన్నారు.జిల్లా పర్మినెంట్ ప్రాజెక్ట్ చైర్పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్ మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ళతో సమానం. అమ్మ నాన్న లు జన్మనిస్తే వైద్యులు వారి సిబ్బంది అనారోగ్య సమయం లో చక్కని వైద్యాన్నందించి, ప్రాణాలను కాపాడుతారన్నారు. ఇదే రోజు పోస్టల్ డే కావడం వలన మేదరిపేట, పెద్దపేట పోస్టల్ డిపార్ట్మెంట్ బీపీఎంలు లక్ష్మణ్, అనిల్లను కూడా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కొండు రామన్న, ప్రచార కార్యదర్శి ఎనగందుల సత్యం, స్థానికులు గడ్డం ప్రేమ్, బత్తుల రమేష్, భువనగిరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ కేంద్ర స్థలం పరిశీలన



**దండేపల్లి, జూలై 01(ప్రజాజ్యోతి) :** మండలంలోని వెల్గనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అందుగులపేట్ శివారులో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రూ.3 కోట్లతో నిర్మించ తలపెట్టిన1 మెగా వాట్ విద్యుత్తు ఉత్పత్తి చేసే సౌర విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ఎంపిక చేసిన ప్రదేశాన్నీ ఎస్ఈఆర్పి సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు జిల్లా డిఆర్డిఓ కిషన్ ఏరియా స్థలం సందర్శించరు. ఈ సందర్భంగా ఎంపికైన స్థలం ప్రదేశంలో బుష్ కటింగ్ (చెట్లునరికివేత), భూమి చదును కొరకు ప్రణాళికను తయారుచేసి పంపాలని సూచించారు.ఇందులో కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి, ఎంపీడీవో జెఆర్ ప్రసాద్, ఏటీఎం ఐకెపి బ్రమ్మయ్య, ఏపీవో ఈజీఎస్ దుర్గాదాస్, ఎమ్మెస్ కోశాధికారి తానుబాయ్, హెచ్ఓసీసీ దినేష్, సీసీలు కోమరవెల్లి, తిరుపతి, జనార్దన్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**ఖానాపూర్ జూలై 1 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మస్కాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవ) ప్రధాన కార్యదర్శి చిలుకూరి రాములు అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మేవ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో 565 మార్కులతో మొదటి స్థానం సాధించిన కట్టేకోల శ్రీవల్లి, 564 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన జూజారే రాజు లకు రెండువేల పదహారు రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు వల్లనే జీవితములో ఉత్తమ పౌరులుగా తీర్చబడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, మేవ కోశాధికారి బలగం రాజన్న,సభ్యులు అంబటి గంగన్న, చిలుకూరి విజయ ప్రకాశ్,చిలుకూరి వెంకట రాములు, సి.హారిక, మిలరపు భూమన్న, వెన్నం అంజయ్య, తొంటి శంకర్,జాడి శ్రీనివాస్,కుర్ర శేఖర్, షేక్ ఇమ్రాన్,శోభారాణి,పుప్పాల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సర్కారు పెద్దపీట

– మంత్రి జూపల్లి కృష్ణారావు

– రూ లక్షలతో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి








**నాగర్ కర్నూల్ జులై 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాన్గల్ మండల కేంద్రంలో రూ. 85 లక్షల ఖర్చుతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యయులపైన ఉందని అన్నారు. యువజన, రైతు, ప్రజా, పౌర సంఘాలు కూడా విద్యార్థులతో పాటు యువతను సన్మార్గంలో నడిపే బాధ్యత తీసుకుకోవాలని కోరారు. విద్య, వైద్యానికి లక్షల రూపాయిలను వెచ్చిస్తున్నారని, పిల్లలను కార్పోరేట్ కు బదులు ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయమం, యోగా, ధ్యానం లాంటి వాటికి సమయాన్ని కేటాయించాలని సూచించారు. అంతకుముందు పాన్గల్ మండలం మల్లాయిపల్లిలోని పాఠశాలలో రోటరీ క్లబ్ ఆద్వర్యంలో రూ. 10 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులు పూర్తి కాగా వాటిని మంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ఉపాధ్యాయ బృందం నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు

# ఇరిగేషన్ అధికారులపై విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ (డీజీ) కి పిర్యాదు

– ఒండ్రు మట్టి తరలింపు, అక్రమ అనుమతులపై సమగ్ర విచారణ జరిపించాలి

– కోట్లాది రూపాయల ప్రభుత్వ సంపదను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్న జిల్లా ఇరిగేషన్ అధికారులు

– విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీకి పిర్యాదు చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్




**నారాయణ పేట నియోజకవర్గం ప్రతినిధి 01 జులై (ప్రజా జ్యోతి)** నారాయణ పేట జిల్లా ధన్వాడ లోని పెద్ద చెరువు నుండి అక్రమ ఒండ్రు మట్టి తరలింపు, అక్రమాలపై నారాయణ పేట జిల్లా నీటి పారుదల శాఖ (ఇరిగేషన్) అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్%డ% ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ (డీజీ) గారికి పిర్యాదు చేసారు. జిల్లాలో నీటి పారుదల శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమ అనుమతులు, ప్రభుత్వ సంపదను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ, ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులుగా ఉంటూ ఉద్యేశ్యపూర్వకంగానే ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని, తక్షణమే జిల్లా ఇరిగేషన్, అధికారుల అనుమతులు, లావాదేవీలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

# కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



**దేవరకద్ర జులై 1 ప్రజాజ్యోతి** ఈనెల 9న జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ నాయకులు కోరారు. మంగళవారము కౌకుంట్ల మండల కేంద్రంలోప్రగతి భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 9 న జరిగే దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని దేవేందర్ నరసింహ సాంబశివుడు కోరారు. కనీసం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేత్రం 26,000 ఇవ్వాలని భవనిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ ప్రైవేటికలను ఆపాలని డిమాండ్ చేస్తూ అధ్యక్షుడు దేవేందర్ నరసింహ వెంకటేశు రాజు టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ధాన్యం అప్పగింత ప్రక్రియ వేగవంతం చేయాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి, జులై 01 (ప్రజా జ్యోతి):** సీఎంఆర్ ధాన్యం అప్పగింత ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం మమ్మలపల్లిలోని రైతు ఆగ్రో ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం శంకరెడ్డిపల్లి గ్రామంలోని కొత్తం ఇండస్ట్రీస్‌లను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సి.ఎస్. జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ (సివిల్ సప్లైస్) బాలు నాయక్ తో కలిసి మిల్లులను తనిఖీలు చేశారు. సీఎంఆర్ డెలివరీల ప్రస్తుత స్థితిని పరిశీలించారు. డెలివరీల ప్రక్రియను వేగవంతం చేసేందుకు మిల్లు యజమానులతో మాట్లాడి మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, డెలివరీలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ డెలివరీలను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు టై బెల్ట్‌లు

# పంపిణీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**దేవరకద్ర జులై 1 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కోయిల్ సాగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, టై బెల్టు లు పంపిణీ చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల కోయిల్ సాగర్ లో ఎల్ఎఫ్ఎల్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు కొట్టం రాజశేఖర్ రెడ్డి అల్లుడు ఆర్ వి ఎస్ హాస్పిటల్ డాక్టర్ చేతన సబితా హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ గారి సహాయంతో 87 మంది ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయంగా టై బెల్టులు పంపిణీ చేశారు. వాటిని జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ శ్రీనివాస్ సీఎంఓ బాలు యాదవ్ మండల విద్యాధికారి పీ బలరాం వైఎస్ఆర్ కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ పాఠశాల హెచ్ఎం మల్లిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా ఎంప్లాయిస్ జెండాను ఆవిష్కరించిన సురాజ్



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 01:** భారత కార్మికోద్యమ చరిత్రలో సముచిత స్థానంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్.జోగులాంబ గద్వాల జిల్లా లోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫీస్ లో మంగళవారం అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జండాను అధ్యక్షుడు సూరజ్ ఎగురావేయడం జెరిగానది,ఈటి కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బీ, రంగారావు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్లాటినం జూబ్లీ సంబరాలను జరుపుకుంటున్న సందర్భంగా.కఠినాతి కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటే తప్ప ఆవిర్భావం సాధ్యపడని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఖ్యాపరంగా చాలా చిన్నది అయినప్పటికీ విశాల ప్రయోజనాల నిన్ను సాధించి పెట్టింది. ధిక్కరించలేని పని పద్ధతుల,నోరెత్తలేని పని షరతుల,చెయ్యి చాచలేని చాలీచాలని జీవిత సత్యాలు మరియు లెక్క పెట్టలేని హిస్టారీతి ప్రైవేటు పరిపాలన విధానాల పర్యవసానాలనే పురిటి నొప్పుల నుండి ప్రోత్సహించబడినదే ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పడింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 74 ఏళ్ల అప్రతిహత ప్రయాణాన్ని పూర్తిచేసుకుని 2025 జూలై ఒకటో తారీకు నుండి ప్లాటినం జూబ్లీ వసంతంలోకి అడుగుచున్నది.ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఆవిర్భావాన్ని కన్న ముందే స్థాపించబడిన ఏఐఐ ఈ ఏ.ఎల్ఐసి జాతీయకరణకు కారణమవడమే కాకుండా ఎల్ ఐసి అప్రతిహత ప్రయాణానికి చోదక సాధనంగా ఉపయోగపడిందని చెప్పడంతో ఎలాంటి సందేహం లేదు.లైఫ్ ఇన్సూరెన్స్ జాతీయకరణ సాధించబడిన తర్వాత ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశ్రమించలేదు.ఐదు కోట్ల ప్రభుత్వ మూలధనంతో 385 కోట్ల మొత్తం లైఫ్ పందుతో ప్రారంభమైన ఎల్ఐసి ప్రస్థానాన్ని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఒక దిశ నిర్దేశంతో ముందుకు నడిపించింది.1969లో 14 బ్యాంకుల జాతీయకరణ పూర్తి గావించిన ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎల్ఐసి విస్తరణ పై అంత శ్రద్ధ పెట్టలేదు.1984 లో అధికారం చేపట్టిన రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి ని ఐదు ముక్కలు చేయాలన్న ప్రతిపాదన చేసింది.అట్టి ప్రతిపాదనను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్వ నాయకులు ఆనాటి పార్లమెంట్ సభ్యులు సునీల్ మైత్రా వారి చాకచక్యంతో ఎల్ఐసి ని ముక్కలు చేయడం వల్ల జరిగే నష్టాలను నాటి ప్రధానికి రాజీవ్ గాంధీకి వివరించి చెప్పారు. అప్పుడు ఆ ప్రతిపాదనను ఆపేశారు. 1984 నుండి 1993 వరకు విపరీతమైన విస్తరణ భారత జీవిత బీమా రంగంలో చోటుచేసుకుంది.1995 లో కంప్యూటర్ ఈ కరణ అంగీకరించి ఉద్యోగులందరికి ఒక ఇంక్రిమెంట్ కూడా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సాధించి పెట్టి దేశంలో టెక్నాలజీని అందిపుచ్చుకునే సంస్థల్లో ప్ర ప్రథమంగా ఎల్ఐసి నిలబడేలా ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేసింది. వాటాల ఉపసంహరణ ను వ్యతిరేకించిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యాపార అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఉద్యోగులను పురమాయిస్తూ,మెగా బిజినెస్ డే అని దేశవ్యాప్తంగా పిలుపు ద్వారా నూతన మైలురాళ్లను నమోదు చేసేలా ఎల్ఐసి ఉద్యోగులు మరియు ఫీల్డ్ ఫోర్స్ ప్రోత్సహించింది అందుచేత 385 కోట్లతో ప్రారంభమైన ఎల్ఐసి నేడు 54 లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్న అత్యంత బలవంతమైన ఆర్థిక వ్యవస్థగా దేశంలో స్థిరపడింది.యజమాన్యం బొంబాయి, మద్రాస్,బెంగళూరు, ధార్వాడ్,మీరట్, మరియు న్యూఢిల్లీ,ఆరు డివిజన్లో పాక్షిక లాకౌట్ ప్రకటిస్తే,దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించిన పోరాటానికి స్పందించి ఆనాటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి రఘునాథ్ రెడ్డి గారు 24. జనవరి.1974 రోజున ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకత్వం తో న్యూఢిల్లీలో చర్చలు జరిపి యజమాన్యంతో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకత్వాన్ని ఆహ్వానింపజేసి వారి ద్వారానే లాకౌట్ చేయబడిన న్యూఢిల్లీ డివిజనల్ ఆఫీస్ గేట్లను తెరిపించారు.అంతేకాకుండా స్ట్రీట్ కార్నర్ మీటింగ్లు కళాజాత సెమినార్లు వంటివన్నీ నిర్వహిస్తూ భారతదేశంలోని ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేటు ప్రాబల్యం ఉండకూడదు అన్న నినాదాన్ని అహర్నిశలు ప్రచారం చేస్తూనే వస్తుంది ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్.దీంతోపాటు అనేక సందర్భాలను పార్లమెంట్ సభ్యులను ఎమ్మెల్యేలను మంత్రులను ఇతర అనేకమంది ప్రముఖులను ఇన్సూరెన్స్ సంఘంలో ఎఫ్డిఐ పెంపు అవసరం లేదని తెలియపరుచున్నాము అని రంగారావు గారు తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి ఉద్యోగుల జీతభత్యాలు గర్వించదగిన స్థాయిలో ఉన్నాయని చెప్పడానికి సందేహంలేదు,ఇలాంటి పరిణామం దానంతట అదే జరిగింది కాదు. ఎల్ఐసి జాతీయకరణకు ముందు ఉన్న 245 ప్రైవేట్ కంపెనీలలోని ఉద్యోగుల జీతభత్యాలకు ఎక్కడ సారు పేట లేదు. స్టాండడైజేషన్ అనే నినాదంతో డిసెంబర్ 5 1996 ఒకరోజు సమ్మెకు ఏఏ పిలుపునిచ్చి సాధించింది. ఇన్సూరెన్స్ రంగంలోకి ప్రైవేట్ కంపెనీలు ప్రవేశించాయి కనుక ఇకపై వేతన సవరణ అసాధ్యమని ప్రభుత్వానికి వత్తాసు పలికే కొందరు ప్రచారం చేసినప్పటికీ అన్ని వేతన సవరణలను బకాయి ఏర్పడిన తేదీ నుండి అరియర్స్ తో సహా సాధించి పెట్టిన ఘనత ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాత్రమే దక్కుతుంది అని తెలియజేశారు రంగారావుగారు. 1991 లో నూతన ఆర్థిక విధానాల అమలు ప్రారంభమైన తర్వాత కేంద్రం ఏర్పరచిన మల్హోత్ర కమిటీ ఎల్ఐసి డివిజనల్ ఆఫీసులను మూసి వేయమని ప్రతిపాదించిన ఇక ఉద్యోగాలు ఓడిపోతాయని చాలామంది భయపడ్డారు.కానీ దాన్ని దీటుగా ఎదుర్కొని ఆ పరిస్థితుల నుండి ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తప్పించింది.2000 సంవత్సరంలో బూజు హెరాయిన్ అండ్ హెూ మిల్టన్ అనే కమిటీ సిఫార్సు మేరకులో 4500 మంది ఉద్యోగులు అధికంగా ఉన్నారని వెంటనే కంపల్సరీ రిటైర్మెంట్ ప్రకటించాలని ప్రతిపాదన వచ్చింది. దీనిని కూడా అధిగమించేలా యజమాన్యంతో చర్చించి ఉద్యోగుల తొలగింపు సరికాదు ఎల్ఐసి విస్తరణకు ప్రయత్నాలు చేపట్టాలని చేసిన ప్రతిపాదన ద్వారా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సఫలీకృతమైంది.ఇప్పుడు కూడా రిటైర్మెంట్లు పెరుగుతున్న సందర్భంగా మరింత రిక్రూట్మెంట్ జరగాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోరుతూ ఇప్పటికే మేనేజ్మెంట్ స్పందించటం లేదు. అంచేత రేపు అనగా జూలై 9న జరగబోవు సమ్మెలో కూడా ఇది ప్రధాన అంశంగా ఉంటుందని రంగారావు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో క్లాస్3 ఎంప్లాయిస్ క్లాస్ టు ఎంప్లాయిస్,క్లాస్ వన్ ఎంప్లాయిస్ మేనేజర్,ఏజెంట్ పాల్గొన్నారు.

## రోగులకు చికిత్సతో పాటు

# మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, జులై 01 (ప్రజా జ్యోతి):** వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జూలై 1వ తేదీ జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నర్సింగాయపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎం సి హెచ్ లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. మున్ముందు రోజుల్లో కూడా క్లబ్ తరఫున ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైద్య విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడంతో పాటు అసలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్యం బాగుండేలా రెండు మూడు వైద్య సలహాలు కూడా ఇవ్వాలని చెప్పారు. ఇలా చొరవ తీసుకొని పనిచేసినప్పుడే మంచి సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సేవలో ముందుంటే పేరు ప్రతిష్టలు వాటి అంతటవే వస్తాయని చెప్పారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఆ స్థానిక భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యమని, భాష నేర్చుకోవడం ద్వారా రోగులతో సులువుగా మాట్లాడగలరని వారి బాధలను అర్థం చేసుకోగలరని చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో వైద్య విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, జిజిహెచ్ సూపరిండెంట్ రంగారావు, ఇతర వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగోవింద్ రాజ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 01 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ మండలంలోని కర్ని పి హెచ్ సి డాక్టర్ తిరుపతికి ఆశా వర్కర్లతో కలిసి జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ అందజేశారు. సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి గోవిందరాజ్ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26, వేల రూపాయలు ఇవ్వాలని, ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ దేశవ్యాప్తంగా జులై 9 న జరుగు సార్వత్రిక సమ్మెలో ఆశా కార్యకర్తలు పాల్గొంటారని వైద్య అధికారి తిరుపతికి మంగళవారం రోజు సమ్మె నోటీసు అందజేశారు. దశబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్యల వల్ల భారత రాజ్యాంగంలో ఆర్టికల్ (19 ) సి ఆర్టికల్ 21, 24,39 డి కి విరుద్ధమైనవి. కోడ్స్ అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు సంఘటిత ఉపాధి ఉద్యోగ భద్రత పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు కార్మికులకు పుట్టగొడుతున్న కేంద్ర ప్రభుత్వ బిజెపి విధానాలు నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 జరిగే సమ్మెలో మక్తల్ మండలంలోని అసలు అందరూ పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గోవిందమ్మ, యశోద, అమీనా బేగం, అనిత స్వప్న, ఇందిరమ్మ, రాధిక, ఆశ బి, తిరుపతమ్మ, బి అనిత, జి వెంకటమ్మ, ఏం రాధమ్మ, ఏ లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

– ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం

– జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, జులై 01 (ప్రజా జ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల జులై 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని ఆయన తెలిపారు. అనుమతులు లేకుండ కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని అన్నారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్షకు అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్





**ఆత్మకూరు, జులై 01 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం అక్కంపేటలోని అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారుల అభ్యసన విధానం గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి రికార్డులను విచారించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి, రెండు, ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా అటెండెన్స్ తీసుకుంటున్న విధానం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు సంబంధించి కే స్టడీ నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఏం వండుతున్నారు, అని వంట నిర్వాహకురాలిని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ కాలనీకి రోడ్డు వేయించాలని కలెక్టర్‌ను కోరగా పంచాయతీ కార్యదర్శికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు వచ్చారని, ఫేషియల్ అటెండెన్స్ తీసుకున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలకు సంబంధించిన భవనం గురించి ఆరా తీసిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల భవనాన్ని ఇవ్వాలని సూచించారు. డైనింగ్ హాలులో ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఫేషియల్ అటెండెన్స్ ను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని, కేస్ స్టడీని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**ఆత్మకూరు, జులై 01 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించారు. సరిత అనే లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. ఏం పనులు చేస్తుంటారని కలెక్టర్ అడుగగా సరిత దంపతులు తాము వ్యవసాయం చేస్తామని సమాధానమిచ్చారు. రైతు భరోసా జమ అయ్యిందా అని కలెక్టర్ అడుగగా రైతు భరోసా జమ అయినట్లు తెలిపారు. ఈ గ్రామంలో ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రి ఎంత తీసుకుంటున్నారని, ఇసుక కంకర, తదితర మెటీరియల్ను ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఏఏ రకాల మొక్కలను పెంచుతున్నారని, నర్సరీలో ఎన్ని మొక్కలు ఉన్నాయని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యాలయంలోని ప్రిన్సిపల్ రూమ్, లైబ్రరీ, స్టోర్ రూమ్, డార్మెట్రీ, టాయిలెట్స్, తరగతి గదులు, డైనింగ్ హాల్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ :** ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు వివరాలను డాక్టర్ చైతన్య అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది, మందులు, ఓపి సేవలను గురించి వైద్యులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలి - తాసిల్దార్ శ్రీనివాస్






**రాయపర్తి, జూలై 1 ప్రజా జ్యోతి :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలకు మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని. ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ను మండల తాసిల్దార్ ఎం. శ్రీనివాసు మరియు మండల అభివృద్ధి అధికార జి. కిషన్ సోమవారం సందర్శించారు. వారు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిలకు జిల్లా కలెక్టర్ సూచన మేరకు షూస్, నోట్బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ 2వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని చిరంజీవి పంకు రిషిక తండ్రి రత్నాకర్ రాగన్నగూడెం నివాసి అయిన విద్యార్థికి బహుకరించారు. పర్యవేక్షణలో భాగంగా ఉన్నత పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన మరియు ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తయారీ మెనూ ప్రకారం చేశారా లేదా అని మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో ఎన్రోల్మెంట్ అయ్యేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని వర్షాకాలం లో అనారోగ్యాల కు గురి కాకుండా పరిశుభ్రమైనటువంటి వేడిగా ఉన్నటువంటి ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించాలని వారికి సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గారే.కృష్ణమూర్తి, పిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సతీష్, మరియు ఉర్దూ ప్రధానోపాధ్యాయురాలు సాషిస్తా బేగం అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఇంచార్జ్ పి.సురేందర్, కె.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిఆర్పి మరియు బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి



**తొర్రూరు, జులై 1 (ప్రజాజ్యోతి) :** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, అధ్యక్షులు ఒమ బిక్షపతి, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూర్ విశ్రాంతి భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం టియుసిఐ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాల తో పాటు, రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ సంస్థలు, ఫెడరేషన్లు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని, ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి హక్కులు, చట్టాలు సాధిస్తే, నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకున్నది అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల తదితర ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశం లో సిపిఐ నుండి తమ్మెర విస్వేశ్వరరావు, సిపిఐఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు సంఘీభావం తెలిపారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మన్, సిపిఐ నుండి పెరబోయిన కిరణ్,సీఐటీయూ వెంకటేశ్వర్లు, రవి, మంగళపల్లి మల్లయ్య, వెంకన్న, టీయుసిఐ నాయకులు గుండాల సోమ నర్సయ్య, మంగళపల్లి రామస్వామి, స్ఫూర్తి భవన నిర్మాణ సంఘం నుండి గద్దల అంజయ్య, సారయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**రాయపర్తి జూలై 01, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ వర్ధన్నపేట వారి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ ను ఘనంగా సత్కరించి వారి యొక్క సేవలను కొనియాడారు. అదేవిధంగా సమావేశమైనటువంటి ఆశ వర్కర్లకు పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. తదనంతరం మండల కేంద్రంలో బస్తీ దవాఖాన ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగినది కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బుద్ధ సునీల్ కుమార్ కార్యదర్శి గారె నర్సయ్య కోశాధికారి కంది ప్రభాకర్ పూర్వ జిల్లా కార్యదర్శి కొమురవెల్లి లింగమూర్తి పూర్వ జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి క్లబ్ నాయకులు రవీందర్ రెడ్డి నయీం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులసేవలను ప్రజలు అందిపుచ్చుకోవాలి



**తొర్రూరు, జులై 1 (ప్రజాజ్యోతి) :** వైద్యుల సేవలను ప్రజలు అందిపుచ్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానికులకు అల్పాహారం అందించారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ వైద్యరంగం ఈ విశ్వంలో మహోన్నతమైన వృత్తి అని, వైద్యో నారాయణో హరి అనే నానుడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. వైద్యుడు కేవలం మందులు ఇవ్వడం మాత్రమే కాకుండా... రోగితో సత్సంబంధాలు నెరిపి కొండంత ధైర్యం అందిస్తాడని గుర్తు చేశారు. అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి... స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ప్రయత్నిస్తాడన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి మాట్లాడుతూ క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారన్నారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వి.శారద, జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప, వైద్యులు బి.శంకర్, పంచగిరి గిరిప్రసాద్, అనిల్, కిరణ్ కుమార్, జ్వలిత, మీరాజ్, నందన, ప్రియాంక, శృతి, సోనా, స్వాతి, మహేష్, సబిత, ఫాతిమా, మాధవి, సేవా తరుణ్ ప్రతినిధులు వి.శైలజ, రాజ సుకన్య, ఉమాదేవి, బి.పద్మ, సులోచన, జ్యోతి, సంధ్యారాణి, సబితా తదితరులు పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

- మృతుడు కొత్తపల్లి సాయినగర్ వాసి







**భీమదేవరపల్లి, జులై 1 (ప్రజాజ్యోతి) :** కొత్తకొండ సబ్‌స్టేషన్ వద్ద కారు బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి స్థానికులు తరలించారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న కారు, బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు కొత్తపల్లి గ్రామంలోని సాయినగర్ కాలనీకి చెందిన శ్రీహరి, వెంకటేష్‌లుగా గుర్తించారు. కొత్తపల్లి సాయి నగర్ గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీహరి(30) అక్కడికక్కడే మృతి చెందగా, మంచిల్ల వెంకటేష్ తీవ్ర కు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎం కు 108 వాహనంలో తరలించారు. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు.

## రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**దామెర, జులై 01 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం ఊరుగొండ గ్రామంలో రజక సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొల్లపల్లి వినోద్, కార్యదర్శిగా చింతల రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ.. తమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులను సంఘం సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

# వైద్యులు... కనిపించే దేవుళ్ళు

- కెమిస్ట్ అండ్ డ్రగ్జిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం





**భీమదేవరపల్లి ,జూలై 1 (ప్రజాజ్యోతి) :** వైద్యులు కనిపించే దేవుళ్ళు... ప్రస్తుత తలెత్తిన ఈ పరిస్థితులు ఈ మాటకు నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. అలాంటి వైద్యులను స్మరించుకుని, సన్మానించుకునేందుకు ఏర్పాటు చేసుకున్నదే వైద్యుల దినోత్సవం. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో భీమదేవరపల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్జిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి, సుధాకర్ హాస్పిటల్ వైద్యాధికారి సుధాకర్, లిటిల్ ఏంజెల్ హాస్పిటల్ వైద్యాధికారి స్వామిరావు లను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కెమిస్ట్ అండ్ డ్రగ్జిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జపూరి మురళి (శ్రీ మణికంఠ మెడికల్), మామిడాల రవీందర్ (రవీంద్ర మెడికల్), సుద్దాల జవహార్ (నవతా మెడికల్) , రాజు (సుశ్రుత మెడికల్) , యాదగిరి (కార్తికేయ మెడికల్), తౌటం రాజేష్ (మా సాయి దత్త మెడికల్) , ఉడుత శ్రీనాథ్ (స్వస్తిక్ జనరిక్ ఫార్మసీ) తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి





**భీమదేవరపల్లి, జూలై 1 (ప్రజాజ్యోతి) :** ఇటీవల మృతి చెందిన దొంగల బాపన్న, ఈరల్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. మంగళవారంమండలం లోని ముల్కనూర్ గ్రామానికి చెందిన దొంగల బాపన్న, ఈరల్ల మల్లయ్యలు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించి, దొంగల బాపన్న, ఈరల్ల మల్లయ్యకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి తన ప్రఘడా సానుభూతి తెలిపి కుటుంబసభ్యులని ఓదార్చి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దొంగల బాపన్న, ఈరల్ల మల్లయ్య ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఆయన వెంట ముల్కనూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.


# మరిపెడలో ఘనంగా వనజీవి రామయ్య జయంతి



**మరిపెడ, జులై 01 (ప్రజాజ్యోతి) :** మరిపెడ ఉన్నత పాఠశాలలో వనజీవి రామయ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మామిడిమొక్కలు నాటారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య జీవితం ఆదర్శనీయమైనదని, మార్గదర్శకమైనదని భావితరాల వారు వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని కోరనైనది. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్ మాట్లాడుతూ వనజీవి రామయ్య తన జీవితకాలంలో కోటిపైగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడానికి తను చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దోమకొండ శ్రీశైలం మాట్లాడుతూ దరిపల్లి రామయ్య గారి అడుగుజాడల్లో నడుస్తూ రామయ్య ఆశయాలను, లక్ష్యాలను తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిటి 3 పత్తి విత్తనాలను నియంత్రించాలి

- సిపిఐ మరిపెడ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మరిపెడ జూలై 01 (ప్రజాజ్యోతి) :** మరిపెడ మండలంలోని రబీ సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభమైనవేళ మరిపెడ మండలంలోనిఅమాయకులైన రైతులను ఆసరాగా చేసుకుని బీటీ3పత్తి విత్తనాలను విచ్చలవిడిగా మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో విక్రయిస్తున్నారు. అదేవిధంగా మరిపెడ మండలంలోని అనుమతి లేని ఫెర్టిలైజర్స్ అనుమతులు ఉండి రెన్యువల్ చేయని చేయని ఫెర్టిలైజర్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిషేధించినటువంటి క్రిమి సహారక రసానిక ఎరువులను అన్ని ఫెర్టిలైజర్ షాపులు నిల్వలు లేకుండా చూడాలని రైతులకు ఎమ్మార్పీ ధరలకు ఎరువుల బస్తాలు క్రిమి సారక మందులను అందించాలని వారు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని మరిపెడ ఏవో కి సిపిఐ మరిపెడ మండలం తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, యాకన్న సత్యం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం: డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, జులై 1 (ప్రజా జ్యోతి): చండూరులో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో





"నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 19వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి శృతి, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, జెల్ల వివేక్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలను సాధించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**
**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు**

హుజూర్ నగర్ జూలై 01 (ప్రజా జ్యోతి) అమరుల ఆశయాలను సాధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు.



మంగళవారం మండలంలోని అమరవరంలో సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు తల్లి మరకతమ్మ అనారోగ్య కారణాల చేత మృతి చెందారు. ఆమె మృతదేహంపై సిపిఐ జెండాను కప్పి నివాళులర్పించిన సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్మికులు, రైతు కూలీల పక్షాన పోరాడింది కమ్యూనిస్టులే నన్నారు. ఆనాటి కమ్యూనిస్టు నాయకుల ఆశయాలను, సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పగిడి సైదిరెడ్డి, కందుల వెంకటేశ్వర్లు, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్**
**విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని వినతి**

ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి): ఆలేరు మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ ఎక్కువైందని, అర్హత లేని టీచర్లను నియమించి విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులతో సమావేశం లేకుండానే యాజమాన్యమే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఒక్క విద్యా సంవత్సరంలోనే షూస్, బెల్టులు, యూనిఫాంలు, పుస్తకాలను తప్పనిసరి చేస్తూ వ్యాపారం ముసుగులో పెద్ద ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. విద్యా రంగాన్ని వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెడుతున్న స్కూళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్, మండల నాయకులు సాయి తేజ, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న నరేష్

## చిట్టిల పేరుతో కోట్లు దండుకున్న కేసులో నిందితుల అరెస్టు, రిమాండ్

**ఆర్థిక నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**టు టౌన్ సి ఐ జెట్టి సోమనర్సయ్య**

మిర్యాలగూడ, జులై 01,(ప్రజాజ్యోతి): చిట్టిల పేరుతో జనాలకు శఠగోపం పెట్టి,కోటిన్నర తో ఉడాయించిన కేసులో నిందితులను టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం టూ టౌన్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను సి ఐ జెట్టి సోమనర్సయ్య వెల్లడించారు. గత 35 ఏళ్ల క్రితం మిర్యాలగూడ పట్టణానికి వలస వచ్చి శాంతినగర్ లో నివాసం ఉంటున్న ప్రధాన నిందితుడు కటకం సైదిరెడ్డి బియ్యం వ్యాపారం చేస్తూ కాలనీవాసులను మచ్చిక చేసుకున్నాడు. అనంతరం అనుమతులు లేకుండానే చిట్టీల వ్యాపారం మొదలుపెట్టి సుమారు 70 మందిని సభ్యులుగా చేర్చుకున్నాడు. 15 ఏళ్లుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్న సైదిరెడ్డి కొంతకాలంగా చిట్టీ పాడిన వారికి చిట్టి డబ్బులు ఇవ్వకుండా మభ్యపెడుతూ వచ్చాడు.
మరికొందరి వద్ద వడ్డీ చెల్లిస్తానని నమ్మబలికి ప్రామిసరి నోట్లు ఇస్తూ వస్తున్నాడు. ఈ విధంగా 42మంది బాధితుల నుండి సుమారు 1.50 కోట్లు పక్కకు వేసుకొని ముఖం చాటేస్తుండటంతో అతని వైఖరి పై అనుమానం



వచ్చిన బాధితులు గట్టిగా నిలదీయడంతో,తన సోదరుడు కటకం వెంకటరెడ్డి,మామిళ్ళ వెంకన్న, గుణగంటి జానయ్యల సహకారంతో రాత్రికి రాత్రే కుటుంబం, సామాగ్రితో సహా పారిపోయాడు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటూ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు మంగళవారం నిందితులను అదుపులోకితీసుకొని,రిమాండ్ కు తరలించినట్లు సి ఐ తెలిపారు. నిందితుల వద్ద చిట్టి పుస్తకాలు, 50 ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాంబాబు, హరీష్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య**

హుజూర్ నగర్, జూలై 01 (ప్రజా జ్యోతి): దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ




వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య కోరారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన 4 లేబర్ కోడ్ ల వల్ల దేశ కార్మిక వర్గం నష్టపోతుందని, కార్మికులు వ్యతిరేకించినప్పటికీ మొండిగా బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్నందున 2025 జులై 9 దేశవ్యాప్త సమ్మె కు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని. పిలుపులో భాగంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 1996 చట్ట ప్రకారం ప్రమాదంలో మరణిస్తే ప్రమాద బీమా వర్తింపచేసే పద్ధతి ఈ కోడ్ అమలయితే లేదని, ఉదాహరణకు 20 అడుగుల లోపు పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద భీమా వర్తించదని ఈ కోడళ్ళలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల మెడలో ఉరితాడు లాంటి ఈ కోడులను ఉపసంహరించుకునేంతవరకు పోరాడేందుకు ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చల్లా జయకృష్ణ పట్టణం ప్రధాన కార్యదర్శి కొమర రాజు కోశాధికారి కంచుపాటి రాంబాబు శీలం వేణు ఉప్పతల నరేష్ రామకృష్ణ షేక్ నాగుల మీరా గోవిందు వీరస్వామి ములకలపల్లి పద్మ నరసింహారావు అక్బర్ సాయి వెంకట్ నర్సయ్య నాగేశ్వరరావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత సమ్మె ను విజయవంతం చేయండి

మోతె, జూలై 1( ప్రజాజ్యోతి ): నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు అన్నారు. మంగళవారం మోతే మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు ) మండల రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని,వీరికి ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక



సమ్మె జరుగుతుందని అన్నారు. 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం 26.000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పనున్నారని, దీనితో కార్మికులు సంక్షేమ పథకాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు పొందటానికి ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతుందని, ఇది కార్మిక వర్గానికి తీవ్రనష్టకరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మిక సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా కొత్తపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు సైదులు, ఉపాధ్యక్షులుగా దైద నవీన్, కోశాధికారిగా కట్ల రమేష్, సహాయ కార్యదర్శిగా దామల్ల సతీష్, మండల గౌరవ అధ్యక్షులుగా నార్ల రంగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా సిఐటియు మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, కార్మికురాలు మంజుల వ్యవహరించిన ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీ నాయక్, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు రంగయ్య షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ నీ విమర్శించే నైతిక విలువ బీర్ల ఐలయ్యకు లేదు

ఆత్మకూర్ ఎం జూలై 1(ప్రజా జ్యోతి) సోమవారం బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ చెప్పిన వారికి ఇచ్చారని మాట్లాడుతున్నారు. ఐలయ్య గుర్తుంచుకో నీ సీఎం మీ పార్టీ అధ్యక్షుని అద్దెకు తెచ్చుకున్నారు గుట్టలో చైర్ పర్సన్ అద్దెకు



తెచ్చుకున్నారు మీరు బిజెపి గురించి మాట్లాడడం సిగ్గుచేటు రామచంద్ర రావు గత 40 సంవత్సరాలు నుండి విద్యార్థి నాయకునిగా పార్టీలో కొనసాగుతున్నారు అనేకసార్లు ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితం గడిపారు సామాన్య కార్యకర్తను గుర్తించి పార్టీ అధ్యక్షులు నియమించింది ఈ వ్యక్తుల కోసం పనిచేయం జెండా కోసం జండా కింద పనిచేస్తాం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శుభసందర్భంగా రామచంద్ర రావు వారికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి... రామచంద్ర రావు గాని బీజేపీ పార్టీని విమర్శించే నైతిక విలువ కూడా లేదని వారు హెచ్చరించారు..

## ఉచిత పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, జులై 01 ,ప్రజా జ్యోతి: విద్యార్థులకు ఇంటర్ బోర్డు సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి [illegible] సాధించాలని స్థానిక కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అన్నారు [illegible] కళాశాల ఆవరణలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై మంచి మార్కులు సాధించాలన్నారు కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాష, శ్రీధర్, మహేష్ కృష్ణ ,వీరన్న ,ఈశ్వర్ నాగరాజు, మదర్ ,శ్రీనివాస్ రజిత తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ షాక్‌తో దున్న మృతి

**బ్రీడింగ్ కోసం కొన్న దున్న మృతితో ఆర్థికంగా కుంగిన రైతు**

ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన కడు పేద రైతు పారుపల్లి భాస్కర్ రెడ్డికి చెందిన దున్నపోతు మంగళవారం రోజున వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. వ్యవసాయ పనులతో పాటు బ్రీడింగ్ కోసం భారీ ఖర్చుతో కొనుగోలు చేసిన ఈ దున్న మృతితో భాస్కర్ రెడ్డి తీవ్రంగా విషాదంలో మునిగిపోయాడు. ఘటన జరిగిన వెంటనే విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో పశు వైద్యుడు డా. పి. శ్రీనివాస్ విచారణ చేసి పంచనామా నిర్వహించారు. విద్యుత్ ప్రమాదం వల్లే దున్న మృతిచెందిందని తేల్చారు. పేద రైతు భాస్కర్ రెడ్డి ఈ ప్రమాదంతో తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలియజేస్తూ, ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి తగిన సాయాన్ని అందించాలని స్థానికులు కూడా కోరుతున్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

చిట్యాల, జూలై 01(ప్రజా జ్యోతి): చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. అనంతరం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ఇటీవలనే ఉద్యోగ విరమణ






చేసిన కోమటిరెడ్డి నరసింహారెడ్డిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రేగులగడ్డ నరసింహ గౌడ్,వాస రామ్మోహన్, పొన్నం లక్ష్మయ్య గౌడ్,పందిరి రమేష్,రంగా వెంకటేశ్వర్లు,అవినేని రమణయ్య,బుస్సా శ్రీనివాస్, కోనేటి ఎల్లయ్య,ఏర్పుల పరమేష్, గంగాపురం భాస్కర్ గౌడ్, నిమ్మనగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**వైద్యులు అనేక త్యాగాలతో ప్రజల ఆరోగ్య రక్షణలో ముందుంటారు: గంగదారి సుధీర్ కుమార్**

ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి): జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ( సిహెచ్ సి )లో వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్లు రామకోటేశ్వరరావు, సంతోష్ తదితర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ సన్మానించి



వైద్యులను శాలువాతో సన్మానిస్తున్న సుధీర్ కుమార్

శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, వైద్యులు తమ జీవితాలను పణంగా పెట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎప్పుడూ ముందుండే నిస్వార్థ సేవాకారులు అని అన్నారు. వారు ప్రజల ప్రాణాలను కాపాడడంలో ఎంతగానో శ్రమిస్తారని, అందుకే ఈరోజు వారి సేవలకు కృతజ్ఞత తెలియజేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది గణేష్, ఊర్మిల, ప్రమీల, లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత, శ్రావణ్, మైల నాగరాజు, కొలనుపాక మాజీ వార్డు మెంబర్ పుప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సి వైద్యులకు రెడ్ క్రాస్ ఘన సన్మానం

ఆలేరు, జూలై 1(ప్రజా జ్యోతి): నేషనల్ డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం ఆలేరు మండల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని సిహెచ్‌సి (సామాజిక ఆరోగ్య కేంద్రం) హాస్పటల్‌లో వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపరిండెంట్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న రాథోడ్‌ను రెడ్ క్రాస్ ప్రతినిధులు సన్మానించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య రంగంలో ఆమె అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఆరోగ్య పరిరక్షణకు ఆమె చేస్తున్న కృషికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు మిట్టపల్లి విజయకుమార్, కృష్ణ, ఫర్ [illegible] మహమ్మద్ గౌస్, సత్యనారాయణలు పాల్గొన్నారు. అదేవిధంగా, వైద్య సిబ్బందిలో డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న, లింగమూర్తి, ఆరోగ్య మిత్ర మొగులగాని కాటమయ్య, ఊర్మిళ, సమీనా, గణేష్ తదితరులు హాజరయ్యారు.



## వన మహోత్సవానికి డి ఎం డబ్ల్యూ ఓ దయానంద్, కిరణ్ గౌడ్




**బోర్లం బాన్సువాడ ఆర్ సి జూలై 01 (ప్రజా జ్యోతి)** తెలంగాణ బొర్లం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎం డబ్ల్యూ ఓ దయానంద్ , ఆర్ ఎల్ సి కిరణ్ గౌడ్ ప్రిన్సిపల్ ఎస్ ధనలక్ష్మి ,పాఠశాల బృందము మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు. విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు, మరియు పాఠశాల తరగతులను పరిశీలించి విద్యార్థినిలకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్నటువంటి గదులు పరిసరాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు . అనంతరం డి ఎం డబ్ల్యు ఓ దయానంద్ మాట్లాడుతూ విద్యార్థినిల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ ధనలక్ష్మికి ఈ క్రెడిట్ దక్కుతుందని అన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పేదవారికి దుప్పట్ల పంపిణీ: డాక్టర్ రమేష్





**బాన్సువాడ ఆర్ సి జూలై 1 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని డాక్టర్ రమేష్ సీతాలే ఆర్ ఎం పి గా ప్రాక్టీస్ చేస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్నరు కోటగిరి మండలం పోతంగల్ గ్రామానికి చెందిన డాక్టర్ సితాలే రమేష్. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ప్రజా జ్యోతి ఆర్ సి ఆయనను పలకరించగా, ఆయన కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు సేవయే మాది ప్రతిఫలం ఆ భగవంతునిదని ప్రతి పనికి ధనము ముఖ్యం కాదని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు అనారోగ్య బారిన పడినప్పుడు వారికి వైద్యం చేస్తూ నాకు దేవుడు ఇచ్చిన దాంట్లో వారికి కొంత నా వంతు సేవ చేస్తూ ముందుకు వెళుతున్నానని అన్నారు. చుట్టుపక్క రెండు మూడు మండలాల ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా, ముఖ్యంగా బ్లడ్ కావాలన్నా నిమిషాలలో స్నేహితుల ద్వారా ఏర్పాటు చేస్తానన్నారు నేను ప్రజలకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ వృత్తి నాకు ఆనందం ఇస్తుందన్నారు.

## ఘనంగా రాజంపేటలో జాతీయ వైద్యుల దినోత్సవం

**– వైద్య వృత్తి ఎంతో పవిత్రం వైద్యులు ప్రాణదాతలు డాక్టర్ సిద్ధిరాములు**




**రాజంపేట జూలై 1 (ప్రజా జ్యోతి)** ప్రతి ప్రాణం విలువైనదని నమ్మి, ప్రజల జీవితాలను కాపాడే పరమ లక్ష్యంతో సేవలందిస్తున్న వైద్యులను సన్మానిస్తూ జాతీయ వైద్యుల దినోత్సవం రాజంపేట ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. భారత ప్రభుత్వం 1991లో జూలై 1న ఈ దినాన్ని అధికారికంగా జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మొదటి ముఖ్యమంత్రి, భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఇట్టం సిద్ధిరాములు, బి.ఎం.ఎస్ డాక్టర్ ఇట్టం రవీంద్ర మోహన్, ఎమ్మెస్ జనరల్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "వైద్య వృత్తి అన్ని వృత్తులకంటే పవిత్రమైనది. మానవత్వానికి ప్రతిరూపంగా వైద్యులు సేవలు అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివి. 'వైద్యో నారాయణో హరి' అనే సామెతకు సార్థకత చేకూర్చారు," అని కొనియాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు లక్షల రూపాయల ఖర్చు లేకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలను వినియోగించుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అత్యాధునిక పద్ధతులతో 24 గంటల అంబులెన్స్ సేవలతో పాటు, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నామమాత్ర ఖర్చుతో వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. అర్హత లేని వ్యక్తులు టెస్టులు లేకుండా మందులు ఇవ్వడంపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చివరగా, కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## హున్సా గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**బోధన్ జూలై 01.(ప్రజాజ్యోతి)** సాలురా మండలం హున్సా గ్రామంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలను ఎత్తుకొని భాజా భజంత్రీలు,డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామ దేవతల ఆలయాల వద్దకు చేరుకున్నారు. గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురియాలని గ్రామదేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గ్రామదేవతలకు బోనాలను సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలు పోచమ్మ,మహాలక్ష్మి దేవిలకు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్మూర్ ట్రెజరీ ఏటిఓగా

## ముహమ్మద్ తాజొద్దీన్ బాధ్యతలు స్వీకరణ



**(ఆర్మూర్), జూలై 1:** ఆర్మూర్ సబ్ డివిజన్ ట్రెజరీ కార్యాలయంలో ముహమ్మద్ తాజొద్దీన్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ (ఏ.టి.ఓ.)గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ట్రెజరీ విభాగంలో క్యాషియర్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఎస్.టి.ఓ.గా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతి స్థానంలోనూ నిజాయతీ, కృషి, సమర్థతతో ప్రసిద్ధి గాంచిన ఆయనకు ఆర్మూర్ ఏ.టి.ఓ.గా అవకాశం లభించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది ముహమ్మద్ తాజొద్దీన్‌కి పూలగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాజొద్దీన్ మాట్లాడుతూ, "ప్రతి స్థాయిలో నేర్చుకుంటూ, అధికారుల మార్గదర్శకంతో ముందుకు వెళ్ళాను. ఈ కొత్త బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తానని" అన్నారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణం పనుల పరిశీలన



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1** మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించినారు. పర్యటనలో భాగంగా తాడ్వాయి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నాణ్యతను పాటిస్తూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అలాగే హౌసింగ్ మెజర్మెంట్ ప్రకారం మాత్రమే ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని, రెవిన్యూ అధికారులతో సమన్వయము చేసుకుంటూ ఉచిత ఇసుక సరఫరా కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, మరియు మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

## వైద్యాధికారికి సన్మానం



**కమ్మర్ పల్లి జులై 1,ప్రజా జ్యోతి.** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన కు వైద్య సిబ్బంది ఘనంగా సన్మానం చేయడం జరిగింది. నేటి సమాజంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలను ఈ సందర్భంగా సిబ్బంది కొనియాడడం జరిగినది ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందిస్తున్న డాక్టర్ స్పందన ని ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి ఆరోగ్య పర్యవేక్షకురాలు స్వరూప మరియు సిబ్బంది ఆమె అందిస్తున్న సేవలను ప్రశంసించారు.గా

## వన మహోత్సవం కోసం అధికారులతో సమీక్ష

**– ఎంపీడీఓ రాజా శ్రీనివాస్**




**కమ్మర్ పల్లి జులై 1,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటవీ శాఖ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో వనమహోత్సవం కార్యక్రమము నర్సరీల గురించి రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సూచనలు జారీ చేసి నట్ల ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని వేగవంతం చేయుటకు ఆదేశాలు జారీ చేసారు.

### సెల్ ఫోన్‌ను అవసరమైన

## సమయంలో మాత్రమే వాడాలి

**ప్రధానోపాధ్యాయురాలు ఉదయలక్ష్మి**




**బోధన్ జూలై 01.(ప్రజాజ్యోతి)** సెల్ ఫోన్ లను అవసరమైన సమయంలో మాత్రమే వాడాలని ఎరాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.బోధన్ మండల్ ఎరాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సెల్ ఫోన్ వల్ల కలిగే లాభాలు మరియు నష్టాలపై అవగాహన కల్పించారు.మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో నా పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ ఫోన్ ఉపయోగించడం పట్ల లాభాల కంటే నష్టాలే అధికంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.సెల్ ఫోన్ లను అనవసరమైన విషయాలకు ఉపయోగించరాదని తెలిపారు.ఈ కార్యక్రమానికి డిసి కాట్రగడ్డ భారతి,డిసి ముప్పనేని శ్రీలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు.విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరాజ్ పల్లిలో ఉచిత వైద్య శిబిరం




**బోధన్ జూలై 01.(ప్రజాజ్యోతి)** బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ బోధన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామస్తులకు వైద్యులు బిపి, షుగర్, టిబి, కంటి చూపు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం వద్దకు గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు. తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు వైద్యులు వివరించారు. సమస్య ఏ కొద్దిగా పెరిగిన వైద్యులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు, బోధన్ ఏఎంసి వైస్ చైర్మన్ నడిపి వసంత్ రెడ్డి, గ్రామ పెద్దలు సాయిలు, సూర రవి, వెంకటేశం గుప్తా, చుక్కన్న, రామ్ చందర్, ఆంజనేయులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ సతీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజే కలాంను ఆదర్శంగా తీసుకొని దేశసేవకు సిద్ధపడాలి

**ఈరవర్తి రాజశేఖర్**

**– టాప్ మెరిట్ విద్యార్థులకు జమాత్ ఏ ఇస్లామీ హింద్ తరపున అవార్డుల ప్రదానం**




**(ఆర్మూర్), ప్రజా జ్యోతి. జూలై 1:** "ప్రతి విద్యార్థి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఆయనలా దేశానికి తన జీవితాన్ని అర్పించడానికి సిద్ధంగా ఉండాలి," అని చార్టర్డ్ అకౌంటెంట్ ఈరవర్తి రాజశేఖర్ పిలుపునిచ్చారు.ఆర్మూర్ జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా విద్యార్థులకు టాపర్‌మెరిట్ అవార్డులు అందజేయడంతో పాటు ఉచిత పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజశేఖర్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. విద్యకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని, సెల్‌ఫోన్‌లకు బానిసలుగా మారకూడదని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఫోన్లలో ఏమి చూస్తున్నారో గమనించి, వారి చదువుల పై దృష్టి పెట్టేలా చూడాలని అన్నారు. జమాత్ జిల్లా అధ్యక్షుడు మన్జూర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ, ఖుర్‌ఆన్‌లో అవతరించిన మొదటి అయత్ 'ఇక్రా' (చదవు) అని పేర్కొంటూ, ఇస్లాం దృష్టిలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. సమాజ అభ్యున్నతికి జమాతే ఇస్లామీ హింద్ విద్యను ప్రధానంగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో జమాత్ రాష్ట్ర సభ్యుడు ఎం.ఎన్. బైగ్ జహీద్, అస్లాం బిన్ మొహ్సిన్, అబ్దుల్ జబ్బార్, వాజేద్, ఖాలెద్, అబ్దుల్లా, రఫీ తదితరులు పాల్గొన్నారు. అవార్డులు, పుస్తకాలు, బ్యాగులు అందుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు జమాతే ఇస్లామీ హింద్ ఆర్మూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చదువులో ఉన్నత ప్రతిభను కనబర్చి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

**– ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**




**బోధన్ జూలై 01.(ప్రజాజ్యోతి).** విద్యార్థిని విద్యార్థులు చదువులో ఉన్నత ప్రతిభను కనబర్చి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎడపల్లి శివారులోని బోధన్ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించారు.పాఠశాలలో పదవతరగతి, ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరాలలో ఉత్తమ మార్కులు సాధించిన బాలికలను శాలువాలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు.అనంతరం పాఠశాల ఆవరణలో అగ్రికల్చర్, బ్యూటీషియన్ కోర్సు కొరకు ఏర్పాటు చేసిన ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల విద్యార్థినులు ఒక చదువులోనే కాకుండా వ్యవసాయంలో మరియు ఇతర రంగాలలో రాణించేందుకు వీలుగా ప్రభుత్వం వొకేషనల్ కోర్సులను ప్రారంభించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందడుగు వేయాలన్నారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూసే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న స్థలంలో ప్రకృతి సేద్యం కోసం తనవంతుగా పాలీహౌస్ నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు మంజూరు చేయిస్తామన్నారు. పాఠశాలకు రంగులు వేసేందుకు నిధులు ఇస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుండి నిర్మాణాలు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంగా శంకర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, జిల్లా గ్రంథాలయా సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటి లింగం,నాయకులు గంగాశంకర్, శరత్ రెడ్డి, నాగరాజు, కామప్ప, మస్తాన్, తాహెర్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడికి సన్మానం

**– రాబోవు స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుస్తాం**

**– జోశ్యం చెప్పిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**



**ఆర్మూర్ జులై 1 (ప్రజాజ్యోతి)** బీజేపీ పార్టీ తెలంగాణ లో రాబోయే రోజుల్లో మరింత పుంజుకుంటుందని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ రెడ్డి, అన్నారు. హైదరాబాదులో నూతన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు,ఎన్నికైన సందర్భంగా శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది స్థానిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుంది అని నిజామాబాద్ జిల్లాలో ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్,మున్సిపల్ చైర్మన్ స్థానాలు కైవసం చేసుకుంటున్నాం అని ఎమ్మెల్యే అన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- రాయపోల్ పిహెచ్‌సి వైద్యాధికారి బల్ల మహారాజ్
- పరిసరాల పరిశుభ్రత పాటించాలి
- దోమలు, ఈగలతో అప్రమత్తం
- సకాలంలో వైద్యులను సంప్రదించాలి
- రాయపోల్ పిహెచ్‌సి వైద్యాధికారి బల్ల మహారాజ్



**రాయపోల్ జూలై 1(ప్రజాజ్యోతి)** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రజలని చుట్టుముడుతుంటాయి నీటి కాలుష్యంతో జలుబు దగ్గు తుమ్ములు వాంతులు నీళ్ల విరోచనాలు వంటి రోగాలు అతులాకుతులం చేస్తాయి. ధోమకాటుతో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలతో పాటు ఫైలేరియా వ్యాధులు వస్తాయి. వీటి బారిన పడి చిన్నారులు వృద్ధులు, గర్భిణీలు అనేక ఇబ్బందులకు గురవుతారు. ఇప్పటికే ఆయా వ్యాధుల బారిన పడిన వారు ప్రభుత్వ ప్రైవేటు, ఆసుపత్రిలో చూపెట్టుకుంటున్నారు. జ్వరం, గొంతు నొప్పి, వాంతులతో ఆసుపత్రుల మెట్లు ఎక్కుతున్నారు. వాతావరణంలో జరిగిన మార్పులతోనే అధిక శాతం సీజనల్ రోగాల బారిన పడుతున్నారని వైద్యులు చెపుతున్నారు. జ్వరం ఇతర లక్షణాలు ఎక్కువగా ఉంటే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని లేకపోతే ప్రాణానికి ముప్పు తప్పదని చెప్తున్నారు.

**- టైఫాయిడ్ లక్షణాలు**

ఎక్కువ రోజులపాటు జ్వరం తీవ్రత, నీళ్లు చీము బంక విరోచనాలు శరీరంలో ఉండే నీటి శాతం తగ్గినట్లు ఏర్పడుతుంది. దీనిని టైఫాయిడ్ లక్షణాలుగా గుర్తించాలి. టైఫాయిడ్ జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను కలిసి చికిత్స చేయించుకోవాలి. లేకపోతే ప్రాణాలకు ప్రమాదం ఉండే అవకాశం ఉన్నది

**- కలరా లక్షణాలు**

నీళ్ల విరోచనాలు, వాంతులు కావడం ద్వారా శరీరంలో నీటి శాతం తగ్గి డిహైడ్రేషన్ అవుతుంది.

**- పచ్చ కామెర్ల లక్షణాలు**

కాలేయానికి వాపురావడం కళ్ళు పసుపు పచ్చగా మారడం ఆకలి లేకపోవడం నిరసనగా ఉండడం పచ్చకామెర్ల వ్యాధిగా గుర్తించాలి

**దోమకాటుతో విష జ్వరాలు**

వర్షాకాలంలో దోమల బెడద తీవ్రమవుతుంది. వానల కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారతాయి. ఖాళీ ప్రదేశాలు మురికి గుంతలు డ్రైనేజీలలో నీటి నిలువలు పెరుకపోయి దోమల ఉత్పత్తి పెరుగుతుంది. దోమ కాటు వల్ల డేంగి మలేరియా చికెన్ గున్యా వంటి విష జ్వరాలతో పాటు ఫైలేరియా వంటి రోగాలు వస్తాయి

**- వర్షాకాలంలో ఈగలతో ముప్పు**

వర్షాకాలంలో దోమల కంటే ఈగల కారణంగానే అనేకమంది ఆసుపత్రిలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈగలను చంపే మందు ప్రత్యేకంగా లేదు. ఈగకు కుట్టే గుణం లేకుండా మెడికల్ ట్రాన్స్‌ఫర్ విధానం వల్ల రోగాలను తెచ్చిపెడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కడ ఉమ్మేసే గుణం ఉండడంతో ప్రజల వద్దకు ప్రాణాంతక వ్యాధులను ఈ రకంగా మోసుకెళ్తుంది. వీటితో కలరా కామెర్లు టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడతారు. దోమకాటుకు గురైన రోగులకు చికిత్స ద్వారా నయం చేయడానికి అవకాశాలు ఉన్నాయి. ఈగల ద్వారా వచ్చిన వ్యాధులను నివారించడానికి తలకు మించిన భారంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఈగలు వాలకుండా ఆహార పదార్థాలపై నిత్యం మూతలు పెట్టి ఉంచాలి. చల్లని పదార్థాల కంటే వేడి పదార్థాలను ఎక్కువ తీసుకోవడం మంచిది.

**- తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే తాగాలి. వాంతులు విరోచనాలు కలరా తో బాధపడుతున్న వ్యక్తికి గ్లాసు నీటిలో ఒక స్పూన్ చక్కెర చిటికెడు ఉప్పు కలిపిన ద్రావణాన్ని లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తరచు తాగించాలి. వైద్యుడు వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలి. కలరా టైఫాయిడ్ పచ్చకామెర్ల వ్యాధులతో బాధపడే రోగులను విడివిడిగా ఉంచాలి. రోగులకు సంబంధించిన గ్లాసులు ప్లేట్లు కూడా విడిగా ఉండేలా చూసుకోవాలి. చిన్న పిల్లలకు మలం కడిగిన తల్లులు తమ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఇంటి పరిసరాలతో పాటు ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. నివాసాల సమీపంలోని మురుగు గుంతలను పూడ్చాలి. ఇంటిలో ఫినాయిల్ తో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి. వర్షాకాలంలో బయట ఆహార పదార్థాలను తీసుకోకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఆహార పదార్థాలపై ఈగలు క్రిములు వాలకుండా ఎప్పుడు మూతలు పెట్టి ఉంచుకోవాలని రాయపోల్ పి హెచ్ సి డాక్టర్ బల్ల మహారాజ్ తెలిపారు

**గ్రామాలలో పరిశుభ్రతతో వ్యాధులు దూరం**

వర్షాకాలంలో పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులు దూరం చేసుకోవచ్చు. నివాసాలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాడకుండా చూసుకోవడంతో పాటు వేడి పదార్థాలు మాత్రమే తినాలి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటినిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. అస్వస్థతకు గురైన వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలి. రాయపోల్ పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ బల్ల మహారాజ్ పిహెచ్సి పరిధిలో ఉన్న సబ్ సెంటర్ లకు గ్రామ ప్రజలకు తెలిపారు.

# జూలై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి
- సమ్మె కరపత్రం విడుదల చేస్తున్న కార్మికులు



**రాయపోల్ జూలై 1 ప్రజా జ్యోతి** దౌల్తాబాద్ మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో మండలంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదనీ విమర్శించారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విరుద్ధమైనవనీ అన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ, కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతు, సమ్మె హక్కుకు సైతం కోల్పోతారని మండిపడ్డారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారనీ కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు మరియు స్కీమ్ వర్కర్లతో సహా కార్మికులందరికీ జాతీయ స్థాయిలో కనీస వేతనం నెలకు రూ.26000/-గా నిర్ణయించాలనీ డిమాండ్ చేశారు. ఔట్సోర్స్, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటిస్లు, ట్రైనీలు వంటి రూపాలలో వివిధ పథకాల క్రింద పనిచేస్తున్న కార్మికులు ఎవరినీ క్యాజువలైన్ చేయరాదనీ, కాంట్రాక్ట్ కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలనీ, నెలకు కనీస పెన్షన్ రూ.9000/- ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులు మరియు వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించి, ఎన్పిఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలనీ, బోనస్, ప్రావిడెంట్ ఫండ్ యొక్క చెల్లింపు మరియు అర్హతపై అన్ని సీలింగ్ లను తొలగించి గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని, విద్యుత్ (సవరణ) బిల్లు 2022ను ఉపసంహరించుకోవానీ, విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలనీ డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు 2025 జూన్ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ %ూ%. లక్ష్మీ కవివిధ రంగాల కార్మికులు బాలమణి, షాహిన్ సుల్తానా, లావణ్య, లక్ష్మీ, బాలరాజు, ఎల్లం, రవి, స్వామి, నర్సింలు, కిష్టయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాలువల భూ సేకరణను ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి





**సిద్దిపేట (ప్రజాజ్యోతి):** జిల్లాలోని రిజర్వాయర్ లా ద్వారా ఆయకట్టుకు నీటిని అందించడం కోసం కాలువల భూ సేకరణను ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నీటిపారుదలశాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గౌరవెల్లి లాంటి రిజర్వాయర్ ల నుండి మరియు తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి వివిధ ప్యాకేజీ ల ద్వారా జిల్లాలోని ప్రతి చెరువులో నీటిని నింపడానికి కావలసిన భూసేకరణను మండలాల వారిగా అధికారులతో చర్చించారు. వివిధ ప్యాకేజీలలో భూ సేకరణకు నిధులు విడుదల చేసినవి, పెండింగ్ ఎంత అనే విషయాలను ఆయా గ్రామ, మండలాల వారిగా పూర్తి సమాచారాన్ని ఆర్డీఓలు ఇవ్వాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో రెవెన్యూ, సర్వేయర్ ల పాత్ర కీలకం అన్నారు. గ్రామాల్లో మండల తహసీల్దార్, సర్వేయర్లు ఆర్డీఓల సహకారంతో కాలువల భూసేకరణ ప్రక్రియ వేగవంతం పూర్తి చెయ్యాలి. అన్నారు సర్వేయర్ అందించిన భూసేకరణ సంబంధిత ఇరిగేషన్ అనుమతులను వెంటనే తహశీల్దార్ లకు అందించిన వెంటనే రైతులకు నష్ట పరిహారం అందజేసి భూమిని ఆధీనంలోకి తీసుకోవాలని తర్వాత నీటిపారుదల శాఖ అధికారులకు అందించి కాలువల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరగాలని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు ఎదురైన పక్కా ప్రణాళికతో పకడ్బందీగా పూర్తి చెయ్యలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు చంద్రకళ, రామ్మూర్తి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు


# ఇందిరమ్మ ఇల్లు రానివారు ఆందోళన పడొద్దు



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** పేద ప్రజల ఇంటి కలను సాకారం చేస్తున్న మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట పట్టణంలో 9. 10. 11. 20. 38. 43 వార్డులలో ఇందిరమ్మ ఇల్లులకు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ అత్తు ఇమామ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు 9.10.11.20.38.43 వార్డులలో మంజూరు అయ్యాయి అని అన్నారు. మంజూరు అయిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఈరోజు భూమి పూజ చేశాం అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు రానివారు ఆందోళన పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం అని అన్నారు. గతంలో డబుల్ ఇల్లు ఇస్తామని చెప్పి కెసిఆర్ మాయమాటలు చెప్పి కాలయాపన చేశారు అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఆయన కుటుంబం సంక్షేమం తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పెంచుకున్నారు అని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అహర్నిశలు శ్రమిస్తున్నారు అని అన్నారు. అప్పుల రాష్ట్రంగా తెలంగాణను కెసిఆర్ మార్చారని కానీ ఆ అప్పులను చెల్లిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కులగననే చేసి దేశానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం ఎక్కడ జైలుకు పోతుందో ఎక్కడ తమ భవిష్యత్తు నాశనం అవుతుందో అని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేలు ఆందోళన మొదలై దాడులకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇలాంటి దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదని ప్రజలు కూడా బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దు అని అన్నారు. ఎంత కష్టమైనా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దంలక్ష్మి రియాజుద్దీన్ కలిముద్దీన్ పయ్యావు ఎల్లం యాదవ్ గ్యాదరి మధు నజ్జు హర్షద్ వహాబ్ రజిని సంతోష సాయి ప్రతాప్ రాకేష్ రాజు షాబుద్దీన్ మెరుగు రాజు పాల్గొన్నారు

# అమ్మ జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు

- హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్



**హుస్నాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణం లోని బురుజు పక్కన గల రైతు బజార్ కాంప్లెక్స్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు కోమటి సత్యనారాయణ, ఎండి హాసన, వల్లపు రాజు, వాల నవీన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ సప్త ఋషి మాట్లాడుతూ ఈ శిబిరంలో స్త్రీ, పిల్లలు, ఎముకల, పిల్లల, జనరల్, దంత వైద్య నిపుణులతో మరి కొందరు వైద్యులు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 238 మంది వైద్య సదుపాయాలు పొందారని, వారందరికీ ఉచిత వైద్యం తోపాటు మందులు కూడా అందించామన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ అక్కు శ్రీనివాస్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొన్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపుగా ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులంతా స్థానికులే ఇక్కడే పుట్టి ఇక్కడే సేవలందిస్తున్న మనందరం ప్రాంతానికి ఋణపడి ఉండాలని ఎప్పుడూ అవకాశం వచ్చినా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేయాలన్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేయాలని అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారానే విషయం మరవ కూడదన్నారు. వైద్య వృత్తి మహా వరం అని అలాగే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ ప్రాంతానికి తన శక్తి మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సేవ చేస్తున్నారని ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 250 పసకల ఏరియా హాస్పిటల్ గా ప్రారంభోత్సవం చేసిన విషయం మనందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఇక్కడే వైద్య వృత్తిలో పీజీ కోర్సు ఏర్పాటు కూడా కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా హామీ ఇవ్వడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ, మాత శిశు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో హుస్నాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, డాక్టర్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి, ధర్మ, శ్రీకాంత్, సందీప్, రాజన్, దాస్, సంపత్, సురేష్, అన్వేష్, రమాదేవి, విజయలక్ష్మి, సమత, హరిప్రియ తదితరాలు పాల్గొన్నారు.

### వర్షాలు పుష్కలంగా కురవాలని

# 11 గ్రామాల హనుమాన్ దేవాలయాల ప్రదక్షిణ



**కల్హే ర్ 1.జులై ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రముఖ దేవస్థానమైన అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రాన్ని కరువు కాటకంతో రక్షించి వర్షాలు కురిపించాలని మంచి పంటలు పండాలని అనంతసాగర్ లోని పెద్దల సమక్షంలో ప్రతి సంవత్సరం లాగే 11 గ్రామలు 11 నిండు నీటి కడువలతో పాదయాత్రగా ప్రతి గ్రామం యొక్క హనుమాన్ వద్ద శ్రీ సంజీవిని ఆంజనేయ స్వామి వారికి అభిషేకం చేసి భక్తి భజనలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్రగా 11 గ్రామాలను తిరగడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు భక్తి భావాలతో వరుణ దేవునికి మంచి వర్షాలు కురిపించాలని చెరువుల కుంటలు వాగులు వంతెనలు నిండుగా నిండి మంచి పాడిపంటలు పండాలని ప్రజలు ఆ భగవంతునితో మోర వినిపించుకుంటున్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# వ్యాసరచన డ్రాయింగ్ ఆటల పోటీలు



**రాయపోల్ జూలై 1 ప్రజా జ్యోతి** విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికనుగుణంగా నడుచుకోవాలని లయన్స్ క్లబ్ గజ్వేల్ విస్డం క్యాబినెట్ చైర్ పర్సన్ కరుణాకర్ అన్నారు. మంగళవారం డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకుని రాయపోలు మండలం వడ్డేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ విజయం తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు రజిని, ఉపాధ్యాయులు సుధాకర్ వరప్రసాద్ మోహన్ రాజయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### మార్డి గ్రామ పంచాయతీలో

# నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంపై పర్యవేక్షించిన ఎంపీడీవో రమేష్ బాబు





**కల్హే ర్. 1.జులై.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని మార్డి గ్రామంలో నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇల్లు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించే పథకం యొక్క ఇండ్ల నిర్మాణం పై మండల కేంద్రమైన కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు. గ్రామపంచాయతీ సెక్రటరీ కలిసి మార్డి గ్రామ పంచాయతీలో నిర్మిస్తున్న ఇంద్ర ఇండ్లను. సందర్శించి నిర్మాణ పనులను వాటి నాణ్యత పరిశీలించడం జరిగింది . లబ్ధిదారులతో మాట్లాడుతూ నాణ్యమైన ఇసుక సిమెంటు ఇనుము ఉపయోగించుకొని కొన్ని తరాలపాటు ఉండేటట్లు నిర్మాణాన్ని చేసుకోవాలని లబ్ధిదారులకు సరైన సమయంలో బిల్లులు అందించడం జరుగుతుందని వారితో చెప్పడం జరిగింది. విజిట్‌తో పంచాయత్ సెక్రటరీ ఇన్స్పెక్షన్‌తో మార్డి ప్రయామరీ స్కూల్, బడి పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం. మరి పరిసరాలలో పరిశుభ్రత దోమల నివారణ. మురికి కాలుల పరిశుభ్రం పరిశుభ్రత కొరకు అందరు కలిసికట్టుగా తమ పరిసరాలను ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ చెట్లను నాటి చెట్లను పెంచడం వలన పర్యావరణాన్ని అందించే వారమవుతామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీని ఏర్పాటు చేసుకోవాలని. గ్రామపంచాయతీ లోని వార్డు మెంబర్లు గ్రామస్తులతో మాట్లాడి పరిశుభ్రత అన్ని మార్గాలకు మొదటి మార్గమని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిబ్బంది మరియు ప్రజా నాయకులు ప్రజలు అందరు పాల్గొన్నారు.

# 'చౌ'రస్తా'.. సిగ్నల్స్ పనిచేయక అవస్థ

అలంకారప్రాయంగా సిగ్నలింగ్ వ్యవస్థ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రోజురోజుకు విస్తరిస్తూ జనాభా వృద్ధి చెందుతున్న నర్సాపూర్ పట్టణంలో అంతకంతకు ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. అనేక ప్రాంతాల నుంచి నిత్యం వందలాది వాహనాలు చౌరస్తా మీదుగా వెళ్తుంటాయి. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవకుండా కొన్నేళ్ల కిందట ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పట్టణం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ కొన్ని రోజులుగా అలంకారప్రాయంగా మారాయి. లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన సిగ్నల్స్ ప్రస్తుతం నిరుపయోగంగా మారడంతో వాహన చోదకులు, కాలినడకన వారు అవస్థకు గురవుతున్నారు. నర్సాపూర్ చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. బాలానగర్ నుండి మెదక్ -సంగారెడ్డి నుండి తూప్రాన్ వెళ్లి ఈ ప్రధాన కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. వందలాది సంఖ్యలో ఈ మార్గాన వాహన చోదకులు ప్రయానిస్తుంటారు. సిగ్నలింగ్ వ్యవస్థ పని చేయకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దింతో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక



**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** పుట్టపాడు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేయని యెడల దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆఫీసు ముట్టడి చేస్తాం అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు అన్నారు. మంగళవారం పరిగి నియోజకవర్గం పాలసీతలీకరణ కేంద్రంలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, దళిత సంఘాల నాయకులు కుల్కచర్ల వెంకట్ మాట్లాడుతూ గత పది రోజుల క్రితం కుల్కచర్ల మండలం, పుట్టపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసి ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విగ్రహంపై దాడి చేసిన మరుసటి రోజున ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రాకోలు నిర్వహించి, వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీకు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని, అయినా కూడా ఇప్పటివరకు ఆ దుండగులను గుర్తించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి, పోలీస్ డిపార్ట్మెంట్ వారు రెండు, మూడు రోజులలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించే విధంగా చర్యలు తీసుకుని వారిని కఠినముగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ప్రధానోపాధ్యాయుల రివ్యూ సమావేశం





**దోమ జూలై 01 (ప్రజాజ్యోతి) :** దోమ మండల కేంద్రంలో దోమమండల విద్యాధికారి వెంకట్ దోమ మండలం ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దోమ ఎంపీడీఓ గ్యామానాయక్ హాజరై పాఠశాల ఎంరోల్మెంట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్కుబుక్స్, యూనిఫామ్ గురించి స్కూల్ వారీగా తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. బేస్ లైన్ టెస్ట్ పరీక్ష నిర్వహించి ఆన్లైన్ ఎంట్రీ చెయ్యాలని సూచించారు. టాయిలెట్ లేని స్కూల్,కంపాండ్ వాల్,కిచెన్ షెడ్ వివరాలు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ..యూ డైస్ ప్లస్ లో స్టూడెంట్స్ %ఇ% టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,ఎండిఎం మెస్సేజ్,ఎఫ్ఆర్ఎస్ రోజువారిగా పంపాలని, ఎండిఎం మెనూ ఫాల్లో చేయడం,వంట పరికరాలు క్లిన్ చేయడం,సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలని,టిఎల్ఎం తో విద్య బోధన చెయ్యాలని, తదితర అంశాల గురించి రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లు అంబెర్నాథ్,లాల్య నాయక్, ఆంజనేయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే అధికారులకు సహకరించాలి

- పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జూలై 01 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి పనులు చేపట్టే అధికారులకు బస్తి వాసులు సహకరించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాలతో బస్తీ లోని పార్క్ సమీపంలో గల రోడ్డు నిర్మాణం కోసం అధికారులు తమ సిబ్బంది చేత మట్టి కుప్పలను ఇతర వ్యర్థాలను తొలగిస్తూ రోడ్డు వేసేందుకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న పనులను మంగళవారం బస్తి వాసులతో కలిసి అధ్యక్షుడు చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు పనులను సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నిధులను కేటాయిస్తూ పనులను పూర్తి చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నేతలు రఘు, చారి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజాజ్యోతి) :** ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ సమావేశం విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిజామాబాద్ లో మంగళవారం పార్టీ నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులో జరగనున్న జైబాపు జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం



**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం, మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దాదె వెంకట్ పటేల్, బాలరాజు పటేల్, సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో మున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, అన్నదాతలుగా, గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్, మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో భారత్ బంద్

- పరిగి బస్టాండ్ కూడలిలో రాస్తారోకో
- ఈవీఎం నిషేధించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి
- గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రం బస్టాండ్ కూడలిలో మంగళవారం భారత్ ముక్తి మోర్చా, జాతీయ ఓబీసీ మోర్చా బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెటవర్క్ మన్యావర్ వామన్ మేశ్రమ పిలుపు మేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19(1)(%బి%) ఆర్టికల్ 19(1)(%బీ%) ప్రకారం రాజ్యాంగ భద్దంగా రాస్తారోకో బంద్ నిర్వహించడం జరిగిందని, ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం పీపుల్స్ రిప్రెసెంటేషన్ యాక్ట్ 1951 ప్రకారం ఫ్రీ ఫైర్, ట్రాన్సపేరెంట్ పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి కానీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా 1989లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎం లను తీసుకొచ్చి పారదర్శకత లేకుండ చేశారని ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ అన్నారు. ఈవీఎం మిషన్ తీసుకోరావడానికి బీజేపీ సహకరించిందని, ప్రజా స్వామ్యాన్ని హత్య చేయడంలో ఎన్నికల సంఘం ముఖ్య పాత్ర వహిస్తుందని ఆరోపించారు. దేశంలో జరుగుతున్నా అన్ని అనర్థాలకు ముఖ్య కారణం ఈవీఎం లే అని, కాబట్టి ఈవీఎం నిషేధించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓబీసీ తోపాటు అన్ని కులాల కులగణన చేసి మండల్ కమిషన్ ను పూర్తిగా అమలు చెయ్యాలని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా బీజేపీ కాంగ్రెస్ ఓబీసీ లకు జనాభా లెక్కలు చెయ్యకపోవడం చాలా దురదుష్టకారం అని అన్నారు. బీహార్ లోని బౌద్ధ విహారను బ్రాహ్మణులు ఖాళీ చెసి బౌద్ధ బిక్షువు లకే అప్పగించాలని మద్దతుగా బంద్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక వాక్ఫ్ బోర్డ్ బిల్లును ఉపసంహరించుకోవాలని, బీజేపీ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచితంగా వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పైన రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ దేశంలో ఈవీఎం ను చూసుకొని అహంకారంతో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమా కారులు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, జిల్లా దళిత సంఘం నాయకులు రాములు, బహుజన సేన జిల్లా అధ్యక్షులు వెంకట్, వ్యవసాయకార్మిక సంఘం దోమ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్, జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, జి వి ఎస్ జిల్లా నాయకులు ఉద్యమా కారుడు శ్రీను నాయక్, గణేష్, వినోద్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి వి. పాండు నాయక్, జిల్లా నాయకులు కొర్ర బాలకృష్ణ, బాబు, తదితర సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను, చెరువులను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది

- నల్లచెరువును అత్యంత సుందరీ కరణంగా తీర్చిదిద్దుతాం
- పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది





**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లిలో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్, గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు, నాళాలు, ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజక వర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ రావ్ ఆసుపత్రిలో ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు

- తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు... వైద్యాన్ని వైద్యో నారాయనో హరి
- సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందుంటుంది





**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు. వైద్యులు తమ ప్రాణం పోతుందని తెలిసి కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగుల కొరకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్యం చేస్తారు. అందుకే వైద్యాన్ని వైద్యో నారాయనో హరి అంటారు. వైద్యం ఒక వృత్తిగా కాకుండా ప్రాణాలను కాపాడే ఒక మహోన్నత శక్తిగా వైద్యాన్ని అభివర్ణిస్తుంటారు. రాందేవ్ రావ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులందరికీ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు. ఈ 2025 సంవత్సరం నినాదం బిహాండ్ ద మాస్క్ హూ హెల్స్ ది హెలర్స్? అనే నినాదంతో వైదలందర్నీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమనికి అదునపు ఆకర్షణ గా ప్రముఖ రేఖి తెరపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమం లో రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ని, ప్రముఖ స్త్రీ నిపుణురాలు చేయదేవిని, ఇతర వైద్యులను ఘనంగా సత్కరించారు. అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంబం తో పాటు సమాజం, సమాజం తో పాటు ఊరు, ఊరు తో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమాజానికి మరింత చేరువయ్యే సేవలను రాందేవ్రావు ఆసుపత్రి ప్రారంభించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి నుండి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత, సూర్యారాజు పాల్గొన్నారు. ఆదరణ ఫౌండేషన్ తరుపున ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సురభి రవీందర్రావు జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు, రవి కుమార్ యాదవ్





**కూకట్ పల్లి, జులై 01 (ప్రజా జ్యోతి) :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ వ్యవస్థాపకులు సురభి రవీందర్ రావు పుట్టిన రోజు వేడుకలు, ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో మంగళవారం ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు ఎం రవికుమార్ యాదవ్ లు హాజరై శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి, కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు నిండు నూరేళ్ళు జరుపుకుని, పార్టీ లోనూ, రాజకీయంగా ను ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవోపేతంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం




**తిరుమలగిరి జూన్ 1(ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు అన్ననగర్ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో గౌడ సంఘం అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతో మహిమ కలిగిన రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకోవడం,అమ్మవారి కళ్యాణంలో పాల్గొనడం తన అదృష్టమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కుమారస్వామి గౌడ్,శ్రీశైలంగౌడ్,రాజు గౌడ్,రవికుమార్ గౌడ్,రామచందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మహేష్,రాజేష్ యాదవ్,మురళి, నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్త దాన శిబిరం



**కూకట్ పల్లి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** జాతీయ 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్పే ట్లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో మంగళవారం కళాశాల ఆవరణ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యా ర్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి పాల్గొని కళాశాల నిర్వాహకులను అభినందించారు. 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం పురస్కరిం చుకొని సీఏ చదువుతున్న విద్యార్థులకు సామాజిక సృహ కల్పించడం హర్షనీయమన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపల్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ మైండ్స్ కృషి చేస్తుందన్నారు. సామాజిక స్పృహను కల్పించడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు బిజెపి నాయకుల వినతి



**తిరుమలగిరి జూలై 1(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయినపల్లి డివిజన్ మానస సరో వర్ హైట్స్ కాలనీ సెక్రటరీ మకరంద్, కాలనీ వాసులు,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతికి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. కాలనీవాసుల సమస్యలు పరిష్కరించేందుకు మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్‌కు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసుల సమస్యలు పరిష్కరించేందుకు ఆయన సుముకుత వ్యక్తం చేసి తన లెటర్ ప్యాడ్ ద్వారా సమస్యలను పొందుపరిచి సంబదిత అధికారులకు ఇవ్వాలని ఎంపి సహకరించారని తెలిపారు. ఈ మేరకు మంగళవారం కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. కమిషనర్ వెంటనే స్పందించి సంబదిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో రమేష్,వరుణ్ లు ఉన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో బస్సు పునరుద్ధరణ

### హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

కొడిమ్యాల,జూలై 01,(ప్రజాజ్యోతి):
వేములవాడ నుంచి చెప్యాలఐరోడ్,పూడూర్ మీదుగా జగిత్యాల వరకు ఆర్టీసీ బస్సు సేవలను మంగళవారం పునరుద్ధరించారు.దాదాపు కొన్ని సంవత్సరాల



నుండి ఈ దారి గుండా బస్సు సౌకర్యం నిలిపేయడంతో..ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.ఈ విషయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే చొరవతో పూడూర్ మీదుగా వెళ్ళెందుకు బస్సు సౌకర్యం ఏర్పడిందని గ్రామ ప్రజలు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ప్యాక్స్ ఛైర్మెన్ బండ రవీందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలివేరి నారాయణ,నాయకులు కడారి మల్లేశం,అనుమండ్ల అజయ్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామస్వామి,మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,రాం రెడ్డి,ఐలయ్య,యూత్ నాయకులు మహేష్,మధు,తిరుపతి,సంతోష్, మల్లేశం,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఎన్నికలు

మెట్ పల్లి ప్రతినిధి, జులై 1,ప్రజా జ్యోతి:

డివిజన్ పరిధిలో ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజె ఐజేయు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. మెట్ పల్లి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్



అధ్యక్షులు బూరం సంజీవ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షునిగా లోక రమణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం, కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెల్పినారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్, సాల్వాల ప్రవీణ్, శ్రీపాద లింబాద్రి, గుమ్మడి లక్ష్మీ నర్సయ్య గౌడ్ తదితరులున్నారు.

## ప్రజ వైద్యుడి కి ఘనంగా సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి, జులై 1,ప్రజా జ్యోతి:

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్
డాక్టర్ గంగా సాగర్ పిల్లల వైద్య నిపుణులు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్



జాతీయ రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్, తెలంగాణ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, మెట్పల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా సేవలందిస్తున్నా ఎంతోమంది పేదలకు సేవలు అందించిన డాక్టర్ గంగాసాగర్ కి శాలువాతో సన్మానించడం జరిగింది, శ్రీ లక్ష్మి పిల్లల హాస్పిటల్ మెట్ పల్లి డాక్టర్ ఎన్ విద్యాసాగర్ రెడ్డి ని కూడా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ల్యాబ్ అసోసియేషన్, పి.ఎం.పి మెట్పల్లి అసోసియేషన్, మార్కెటింగ్ అసోసియేషన్ గోరుమంతుల సురేందర్, రెండ్ల శంకర్ , దొంతుల చిన్నయ్య, బోల్లవేణి రాజ్ కుమార్, ఎడపెల్లి అశోక్, వీ రాజేష్, ముకిమ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు

**-శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయండి.**
**-రానున్న వర్షాల దృష్ట ప్రజలను అప్రమత్తం చేయాలి**
**-రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి**
**-రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.**
**-నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**






జగిత్యాల,జులై 1, (ప్రజాజ్యోతి)
సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. మంగళవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడం ద్వార కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందిఅన్నారు. నేరాలను నియంత్రణ లో సీసీ కెమెరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజూ చెక్ చేసుకోవాలని, పనిచేయని సీసీ కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

--గణేష్ ఉత్సవాలు విగ్రహా తయారీ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి.

గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన విగ్రహా తయారీ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండ చూడాలని, విగ్రహాలు తయారు చేసే క్రమంలో లేదా వాటిని తరలించే క్రమంలో జరిగే ప్రమాదాల గురించి తయారీదారులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా సంబంధిత విద్యుత్ శాఖ వారితో సమావేశం చేసుకుంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

--రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ,అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వారే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

--రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.

జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో, డిఎస్పిలు వెంకటరమణ,రఘు చందర్, రాములు, డిసిఆర్బి, ఎస్ బి ,ఐటి కోర్,సిసిఎస్ , ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు సి.ఐ లు,సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,రవి, సురేష్ , ఎస్.ఐ లు డిసిఆర్బి, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం

సుల్తానాబాద్ జులై 1 (ప్రజా జ్యోతి)
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు క్లబ్ ప్రతినిధులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ...భారతరత్న, ప్రఖ్యాత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వైద్యులు చికిత్స చేసి పునర్జన్మని ఇస్తారని, రోగాలను నియంత్రించడమే కాకుండా సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స చేస్తారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించి, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పిస్తారని, రోగులకు శారీరకంగా, మానసికంగా స్వాంతన కలిగించి చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని దేశానికి అందించడంలో వైద్యుల అసమాన, అద్వితీయమైన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. మా సేవల్ని గుర్తించి




సన్మానించినందుకు లయన్స్ క్లబ్బును అభినందిస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో "జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే" ను పురస్కరించుకొని ఇద్దరు చార్టెడ్ అకౌంటెంట్లు కోమాకుల ఆదిత్య, కొక్కుల శ్రీనివాస్ లను అలాగే "జాతీయ తపాలా కార్మికుల దినోత్సవం" సందర్భంగా తపాలా కార్మికుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం లయన్స్ 320జి జిల్లా దశాబ్ది ఉత్సవ వేడుకలను కేకు కట్ చేసి క్లబ్ సభ్యులందరూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు గజభీంకర్ జగన్, దీకొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, రాయల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,జూలై 1,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇస్కాన్ మెట్పల్లి వారి ఆద్వర్యం లో జగన్నాథ రథ యాత్ర ప్రారంభం సందర్భంగా జగిత్యాల రోటరీ క్లబ్ వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ



సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు అడువల లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్,డిష్ జగన్,శివ కేసరి బాబు,దుమాల రాజ్ కుమార్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, భోగ చిన్న జి ఆర్,కత్రోజ్ గిరి,రంగు మహేష్,పోతునుక మహేష్, రవి శంకర్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల్ టౌన్, జూలై 1, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలో మంగళవారం రోజున జరిగిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో నాయకులతో కలిసి



పాల్గొన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవాన్ ఆశీస్సులు జగిత్యాల ప్రజలందరిపై ఉండాలని, అందరికీ విజయం చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అవారి శివ కేసరి బాబు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు చింతల గంగాధర్ నీలి ప్రతాప్ మహిళా నాయకులు అనురాధ కవిత గంగమ్మ జలజ మరియు హరే కృష్ణ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### --జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్జ

జగిత్యాల్ టౌన్,జూలై 1, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## సిఎ ్స ఒలంపియాడ్‌లో ప్రగతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

రామగిరి, జులై 01 (ప్రజాజ్యోతి) :

ఎంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాల విద్యార్థులు సిమ్స్ ఒలంపియాడ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఈ విషయాన్ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి తెలిపారు. విద్యార్థులు కే. భవ్యశ్రీ, విద్వాన్, సిహెచ్. కార్తికేయలు సిమ్స్ ఫౌండేషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారన్నారు. విజేతలను హైదరాబాదులోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో మెమెంట్లు, నగదు బహుమతులతో సత్కరించారనీ పేర్కొన్నారు. కాగ మంగళవారం ప్రగతి పాఠశాల ఆవరణలో విజిదులుగా నిలిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ అద్వకేశవరెడ్డి, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. సిమ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అరకాల రామచంద్రారెడ్డి నేతృత్వంలో "విద్యార్థుల్లో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఫౌండేషన్ అధిక ప్రమాణాలతో పరీక్షలను నిర్వహిస్తోందనీ, ఇవి భవిష్యత్తు పరీక్షలకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విజేతలను అభినందించారు. ఈ విజయం విద్యార్థుల కృషికి, టీచర్ల మార్గదర్శకానికి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ప్రతిఫలమని పేర్కొన్నారు.




## అతి తక్కువ కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే

**గ్రామాల అభివృద్ధికి తోడుపడత**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ జులై 1 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు. 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...
రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బషీరుద్దీన్ , ఎంపీడీఓ దివ్య దర్శన్ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు



,దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, జూపెల్లి తిరుమల్ రావు,పన్నాల రాములు,వేగోళం అబ్బాయి గౌడ్, సందీప్ రావు బ్లమూరి వెంకటరమణ రావు, భూచ్చి రెడ్డి, కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పు

**గాయాల పునరుద్ధరణకు ప్లాస్మా, మూలకణాల థెరపీలు**

**తక్కువ వ్యయం తో ఆశాజనక ఫలితాలు**

**దేశం, రాష్ట్రం లో అతి వేగంగా అభివృద్ధి**

**ఇక మన జిల్లాలోను అందుబాటులో ..**

**విజయవంతమైన న్యూలైఫ్ హాస్పిటల్ బృందం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 1, (ప్రజా జ్యోతి): అంతర్జాతీయంగా ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న ఈ చికిత్సా విధానాలు మన దేశం, రాష్ట్రంలో కూడా అతి వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఆసక్తికరంగా మన జిల్లాలోను ఈ తరహ వైద్యం అందుబాటులో ఉండడం విశేషం.

**కాలం గడిచేకొద్దీ మనిషి శరీరం ఆరోగ్యంగా ఉండాలన్న ఆకాంక్షకు ఆధునిక వైద్య రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. గాయాల పునరుద్ధరణలో ఇప్పటివరకు వేసే పాలస్తీలు, శస్త్రచికిత్సలు మొదలైన సాంప్రదాయ చికిత్సలకు ఇక కలం చెల్లింది. వాటి స్థానాన్ని ఇప్పుడు ప్లాస్మా (పిఆర్పి), మూలకణ (స్టెమ్ సెల్) ల చికిత్సలు ఆక్రమిస్తున్నాయి.**

## ప్లాస్మా థెరపీ ...

రోగి రక్తం ద్వారానే గాయం నయం చేసే పద్ధతిని ప్లాస్మా థెరపి 'పిఆర్పి' %ళి%ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా%రి% అంటారు. ఈ థెరపీ పద్ధతిలో రోగి స్వంత రక్తాన్ని తీసుకుని, దాని నుంచి ప్రత్యేకంగా ప్లేట్‌లెట్లు, గ్రోత్ ఫ్యాక్టర్లతో ఉన్న ప్లాస్మాను వేరు చేస్తారు. దీన్ని గాయపడిన చోట ఇంజెక్ట్ చేస్తే, శరీర శాస్త్ర ప్రక్రియలు వేగంగా పనిలో పడతాయి. ఆ గాయాలు త్వరిత గతిన మానేందుకు అత్యంత కీలకంగా ఈ కణాలు నేరుగా దోహదపడుతాయి. ఇది సహజంగా శరీరమే తనను తాను నయం చేసుకునేలా ప్రోత్సహించే సాంకేతికత ప్రక్రియ. సాధారణ గాయాలు , ప్రమాదాలు జరిగినప్పుడు గాయం త్వరగా మానేందుకు.. క్రీడాకారులు, వృద్ధులు, ఆపరేషన్ల



కంటి కింద గాయం తగిలిన సమయంలో..

తర్వాత నెమ్మదిగా కోలుకునేవారికి ఇది ఓ వరంలా మారుతోంది.

## మూలకణాల థెరపీ..

ఇంకొక వైపు, మూలకణాల చికిత్స (స్టెమ్ సెల్ థెరపీ) మరింత లోతైన ప్రయోజనాలు కలిగించగలదని నిపుణులు చెబుతున్నారు. రోగి శరీరంలోని బోన్ మారో లేదా కొవ్వు కణాల నుండి తీసిన మూలకణాలను గాయపడిన భాగంలోకి ఇంజెక్ట్ చేస్తే, అవి అక్కడి కణాలుగా మారి శరీర భాగాన్ని తిరిగి పునర్నిర్మించగలవు. మోకాలి గుజ్జు లోపం, గాయంతో బాధపడుతున్న రోగులపై మూలకణాల చికిత్స అత్యంత సానుకూల ప్రభావం చూపగలదని వైద్యులు తెలిపారు. ఈ రెండు థెరపీలు శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఫలితాలివ్వడం వల్ల,



థెరపీ చికిత్స అనంతరం..

బాధింప రోగులకు మెడిసిన్ రహిత వైద్యానికి దారితీస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ విధానాలు పూర్తిగా ప్రామాణికంగా అవ్వాలంటే ఇంకా మరిన్ని క్లినికల్ పరిశోధనలు అవసరం. ఖరీదు విషయంలో రెండు చికిత్సలు మధ్య




తరహా కుటుంభికులకు అందుబాటులో ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరింత సామాన్యీకరణ జరగవచ్చని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## న్యూలైఫ్ హాస్పిటల్ లో ..

తక్కువ శస్త్రచికిత్సలు %-% ఎక్కువ సహజత ఉన్న ఈ రేడు థెరపీ విధానాలు ఇప్పుడు మన జిల్లాలోని ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయి. సరిగ్గా మూడు వరాల క్రితం కంటి కింద భాగంలో లోతన గాయం తో బాధపడుతున్న ఓ యువకుడికి ఇ తరహా వైద్యం తోనే సాధారణ స్థితికి తిసుకోచ్చారు న్యూలైఫ్ హాస్పిటల్ బృందం. డా . శంకర్ నాయక్ అధ్వర్యంలో జరిగిన ఈ అరుదైన శస్త్రచికిత్స థెరపీ విజయవంతమయ్యిందని వారు పేర్కొన్నారు. గాయం తక్షణమే మానిపోవాలి అనేది కేవలం ఆకాంక్ష మాత్రమే కాదు %-% ఇప్పుడు అది సాధ్యమయ్యే హోదాలోకి వస్తోంది," అని డా. శంకర్ నాయక్ వ్యాఖ్యానించారు.

ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు, ప్రభుత్వ సహకారం, మరియు ప్రజల్లో అవగాహన పెరిగితే, ఇది మన ఆరోగ్య సంరక్షణ పథకానికి ఓ నూతన అధ్యాయంగా నిలుస్తుందని అయన అభిప్రాయపడ్డారు.

---

# పాశ మైలారం సిగాచి ఫార్మా కార్మికుల మరణాలకు కారణమైన వారిని తీవ్రంగా శిక్షించాలి.

## టి.యు.సి.ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ .

సత్తుపల్లి జూలై1(ప్రజా జ్యోతి).

ఉమ్మడి రాష్ట్రంలో కానీ, తెలంగాణలో కానీ ఎప్పుడు జరగని తీవ్రస్థాయిలో సిగాచి ఫార్మా మరణ హోమం జరిగిందని టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ అన్నారు. ఈ మారణ హోమాన్ని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండిస్తున్నామనీ, మరణాల సంఖ్య పెరుగుతున్న ఇప్పటివరకు మరణించిన కార్మికులకు జోహార్లు తెలియజేస్తున్నామన్నారు. ఈ మారణాలకు కారణమైన ఫార్మా యాజమాన్యం ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు మరణాలు జరిగినప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులు సందర్శించి హామీలు ఇవ్వటం పరిపాటిగా మారింధని,తర్వాత యధాత స్థితిని కొనసాగించడం చేస్తున్నారని, ఇది సరైన వ్యవహారం కాదని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయ న్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను యజమానులకు అనుకూలంగా మారుస్తూ, లేబర్ అధికారులకు అధికారాలు లేకుండా చేయడానికి ఖండించారు 29 చట్టాలను మార్చి 4 కోడలుగా మార్చిన దాంట్లో కార్మికుల భద్రత మారిపోయిందన్నారు. కార్మికుడి భద్రత పరిశ్రమల్లో తనిఖీలు లేకుండా చేశారన్నారు. కార్మిక అధికారులు తగినంత లేకుండా చేయటం అధికారాలు మృగ్యం కావడంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయ న్నారు. 2020 నుండి ప్రతి సంవత్సరం 50 మందికి పైగా మరణం, వందలాదిమంది క్ష తగాత్రులు అవుతున్న ప్రభుత్వం తాత్కాలిక చర్యలకు పూనుకోవటం తర్వాత వదిలేయటం జరుగుతుందన్నారు. కుటుంబాలను ప్రభుత్వం యాజమాన్యం పూర్తిగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో



మాదిరిగా మన దేశంలో కూడా కట్టుదిట్ట చర్యలు, చట్టం ఉండాలని వారు కోరారు.

---

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

భద్రాచలం జూన్1(ప్రజా జ్యోతి): భద్రాచలం రాజావీధిలో చిన్న జియర్ స్వామి మఠం నందు డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్





డే వేడుకలు నిర్వహించారు . ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు . లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం ఉన్న వైద్యులందరిని ఆహ్వానించి వారు చేస్తున్న సేవలకు గుర్తించి వారికి ఘనంగా శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ కాంతారావు, డాక్టర్ నారాయణ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ విజయ రావు,డాక్టర్ ప్రమీల రాణి, డాక్టర్ స్పందన, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ లోకేష్ డాక్టర్ శ్రీకాంతి, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ నీలిమ, డాక్టర్ అలీన శాంతి, డాక్టర్ మౌనిక, డాక్టర్ గీతా పవన్, డాక్టర్ పవన్ లు ఉన్నారు.

---


# మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలు బహుకరణ.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు... నారాయణవరపు శ్రీనివాస్.

సత్తుపల్లి జూన్1(ప్రజా జ్యోతి).

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని బీసీ ఉద్యోగస్తులకు,వారి కార్యాలయలకు వెల్లి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలను మంగళవారం బహుకరించారు.

అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సంఘ సంస్కర్త, తత్వవేత్త, సామాజిక ఉద్యమకర్త, అని ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు పూలే స్త్రీ విద్య, అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థ కు వ్యతిరేక ఉద్యమాలకు ఆయన కృషి ఎనలేనిది అని ఆయన అన్నారు. స్త్రీ విద్య వల్ల ఆనాటి సమాజంలో అణగారిన వర్గాల విద్యకు ఎంతో దోహదపడ్డాయిని భారతదేశంలో మొట్టమొద టిసారిగా బాలికల కోసం పాఠశాలలు స్థాపించటటమే కాకుండా,సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం కోసం పోరాడారని,గులాం గిరి అనే పుస్తకాన్ని రాసి ఆనాడు ఎంతోమందిని చైతన్యపరిచి,మొత్తం మీద జ్యోతిరావు పూలే సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎంతో కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగానే నేటి సమాజంలో ఎన్నో సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి అని శ్రీనివాస్ ఆ మహనీయుడి సేవలను కొనియాడారు.



బానిసత్వం, అంటరానితనం అనేక మూఢనమ్మకాలతో చీకట్లు అలుముకున్న జాతులలో వెలుగులు నింపిన మహాత్ముడు,ఈ దేశంలో ఒక్కడే అని అతనే మహాత్మ జ్యోతిరావు పూలే కాబట్టి ఆ మహనీయుని జయంతి లోపు జిల్లా లో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూలే చిత్రపటాలు ఉండే విధంగా నేటి నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో అందించడం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను, రసూల్, చారి, సాయి శ్రీను, వెంకటాచారి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా గ్రాండ్ మౌలాలి జన్మదిన వేడుకలు.

సత్తుపల్లి జూలై1 (ప్రజా జ్యోతి).

మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్,గ్రాండ్ ఫర్నిచర్ అధినేత మౌలాలి జన్మదిన వేడుకలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, దూదిపాళ్ళ రాంబాబు, రఫీ, యూనిస్, రామారావు,షరీఫ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టీచర్ సత్యనారాయణ రెడ్డి సేవలు అమోఘం... ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూలై1(ప్రజా జ్యోతి).

ఇటీవల పదవీ విరమణ పొందిన పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి సేవలు అమోఘమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం కృషి బైపాస్ రోడ్ లో



గల పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందారు. ఆమె మంగళవారం ఆ దంపతులను పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిలిపేది ఉపాధ్యాయులేనని, ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చిన ఆయన సేవలను వెలకట్టలేని అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గండుగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయు లుగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన నరసింహా రావు కలుసుకొని ఆయనను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్,వినుకొండ కృష్ణ,రఫీ తదితరులు ఉన్నారు.

## మంగళ, శుక్రవారంలలో ఫిజియోథెరపీ.

కారేపల్లి, జూలై 1, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని విద్య వనరుల కార్యాలయంలో వారంలో రెండు రోజులు ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు



ఫిజియోథెరపిస్టు రత్తమ్మ, ఐ ఈ ఆర్ పి టీ శైలజ తెలిపారు. మంగళవారం ఫిజియోథెరపీ కార్యక్రమంలో పాల్గొన్నరు. వారిసందర్భంగా మాట్లాడుతూ ప్రతి వారంలో మంగళవారంతో పాటు, శుక్రవారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ విషయాన్ని గమనించి ఫిజియోథెరపీ తీసుకుంటున్నటువంటి వారు ఈకార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పాల్గొని పలు సలహా సూచనలు ఇచ్చారు.

## కళ్ళకు కనిపించే డాక్టర్లే నిజమైన దేవుళ్ళు..

### లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు..

తల్లాడ, జులై 1 (ప్రజా జ్యోతి న్యూస్): సమాజంలో ప్రజల ప్రాణాలు కాపాడే కళ్ళకు కనిపించే దేవుల్లే నిజమైన డాక్టర్లు అని తల్లాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఐ రత్న మనోహర్,, డాక్టర్ నీలిమతో పాటు పలువురు డాక్టర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు, ఎలెక్ట్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, ఎలక్ట్ సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, ఎలెక్ట్ ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, కటికి వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి ,సింగిరికొండ సతీష్, తోట శ్రీనివాసరావు, తోట మురళి, దాసరి శ్రీనివాసరావు, గుడిపల్లి బాలకృష్ణ, మూలగుండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**
**- జిల్లాలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్**

వనపర్తి ప్రతినిధి, జులై 01 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారికి భోజనాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే వడ్డించాలని సూచించారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించే



ముందు సూపర్వైజర్లు తినే రుచి చూడాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోతే స్టాక్ ను అనుమతించవద్దని చెప్పారు. అదేవిధంగా, పాఠశాలకు సంబంధించి గతేడాది పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు బట్టి విధానంలో కాకుండా ఫార్ములాలను అనుసరించి పాఠ్యాంశాలను నేర్చుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారానే గణితంలో మెరుగైన మార్కులను సాధించగలమని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలను రాబట్టారు. పాఠశాలలో నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించిన కలెక్టర్, స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులు కూడా చెక్ చేయాలని సూచించారు.

### హరిజనవాడ ప్రభుత్వ పాఠశాల సందర్శన

జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ సరైన సమయానికి వస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను పరిశీలించిన



కలెక్టర్, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

జిల్లా కేంద్రంలోని గాంధీనగర్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు అంజి, వెంకటమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించగా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సందేహాలు ఉంటే మోడల్ ఇందిరమ్మ గృహాన్ని సందర్శించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జి సి డి వో శుభలక్ష్మి, హౌసింగ్ డిఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ÷నాన్సింగ్ అందించనున్నారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**రాయపోల్ పి హెచ్ సి వైద్యాధికారి బల్ల మహారాజ్**
**- పరిసరాల పరిశుభ్రత పాటించాలి**
**- దోమలు, ఈగలతో అప్రమత్తం**
**- సకాలంలో వైద్యులను సంప్రదించాలి**
**- రాయపోల్ పి హెచ్ సి వైద్యాధికారి బల్ల మహారాజ్**

రాయపోల్ జూలై 1(ప్రజాజ్యోతి)
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రజలని చుట్టుముడుతుంటాయి నీటి కాలుష్యంతో జలుబు దగ్గు తుమ్ములు వాంతులు నీళ్ల విరోచనాలు వంటి రోగాలు అతులాకుతులం చేస్తాయి. ధోమకాటుతో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలతో పాటు ఫైలేరియా వ్యాధులు వస్తాయి. వీటి బారిన పడి చిన్నారులు వృద్ధులు, గర్భిణీలు అనేక ఇబ్బందులకు గురవుతారు. ఇప్పటికే ఆయా వ్యాధుల బారిన పడిన వారు ప్రభుత్వ ప్రైవేటు, ఆసుపత్రిలో చూపెట్టుకుంటున్నారు. జ్వరం, గొంతు నొప్పి, వాంతులతో ఆసుపత్రుల మెట్లు ఎక్కుతున్నారు. వాతావరణంలో జరిగిన మార్పులతోనే అధిక శాతం సీజనల్ రోగాల బారిన పడుతున్నారని వైద్యులు చెపుతున్నారు. జ్వరం ఇతర లక్షణాలు ఎక్కువగా ఉంటే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని లేకపోతే ప్రాణానికి ముప్పు తప్పదని చెప్తున్నారు.

### - టైఫాయిడ్ లక్షణాలు

ఎక్కువ రోజులపాటు జ్వరం తీవ్రత, నీళ్లు చీము బంక విరోచనాలు శరీరంలో ఉండే నీటి శాతం తగ్గినట్లు ఏర్పడుతుంది. దీనిని టైఫాయిడ్ లక్షణాలుగా గుర్తించాలి. టైఫాయిడ్ జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను కలిసి చికిత్స చేయించుకోవాలి. లేకపోతే ప్రాణాలకు ప్రమాదం ఉండే అవకాశం ఉన్నది

### - కలరా లక్షణాలు

నీళ్ల విరోచనాలు, వాంతులు కావడం ద్వారా శరీరంలో నీటి శాతం తగ్గి డిహైడ్రేషన్ అవుతుంది.

### - పచ్చ కామెర్ల లక్షణాలు

కాలేయానికి వాపురావడం కళ్ళు పసుపు పచ్చగా మారడం ఆకలి లేకపోవడం నిరసనగా ఉండడం పచ్చకామెర్ల వ్యాధిగా గుర్తించాలి

### దోమకాటుతో విష జ్వరాలు

వర్షాకాలంలో దోమల బెడద తీవ్రమవుతుంది. వానల కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారతాయి. ఖాళీ ప్రదేశాలు మురికి గుంతలు డ్రైనేజీలలో నీటి నిలువలు పెరుకపోయి దోమల ఉత్పత్తి పెరుగుతుంది. దోమ కాటు వల్ల డేంగి మలేరియా చికెన్ గున్యా వంటి విష జ్వరాలతో పాటు ఫైలేరియా వంటి రోగాలు వస్తాయి

### - వర్షాకాలంలో ఈగలతో ముప్పు

వర్షాకాలంలో దోమల కంటే ఈగల కారణంగానే అనేకమంది ఆసుపత్రిలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు.



ఈగలను చంపే మందు ప్రత్యేకంగా లేదు. ఈగకు కుట్టే గుణం లేకుండా మెడికల్ ట్రాన్స్‌ఫర్ విధానం వల్ల రోగాలను తెచ్చిపెడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కడ ఉమ్మేసే గుణం ఉండడంతో ప్రజల వద్దకు ప్రాణాంతక వ్యాధులను ఈ రకంగా మోసుకెళ్తుంది. వీటితో కలరా కామెర్లు టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడతారు. దోమకాటుకు గురైన రోగులకు చికిత్స ద్వారా నయం చేయడానికి అవకాశాలు ఉన్నాయి. ఈగల ద్వారా వచ్చిన వ్యాధులను నివారించడానికి తలకు మించిన భారంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఈగలు వాలకుండా ఆహార పదార్థాలపై నిత్యం మూతలు పెట్టి ఉంచాలి. చల్లని పదార్థాల కంటే వేడి పదార్థాలను ఎక్కువ తీసుకోవడం మంచిది.

### - తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే తాగాలి. వాంతులు విరోచనాలు కలరా తో బాధపడుతున్న వ్యక్తికి గ్లాసు నీటిలో ఒక స్పూన్ చక్కెర చిటికెడు ఉప్పు కలిపిన ద్రావణాన్ని లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తరచు తాగించాలి. వైద్యుడు వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలి. కలరా టైఫాయిడ్ పచ్చకామెర్ల వ్యాధులతో బాధపడే రోగులను విడివిడిగా ఉంచాలి. రోగులకు సంబంధించిన గ్లాసులు ప్లేట్లు కూడా విడిగా ఉండేలా చూసుకోవాలి. చిన్న పిల్లలకు మలం కడిగిన తల్లులు తమ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఇంటి పరిసరాలతో పాటు ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. నివాసాల సమీపంలోని మురుగు గుంతలను పూడ్చాలి. ఇంటిలో ఫినాయిల్ తో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి. వర్షాకాలంలో బయట ఆహార పదార్థాలను తీసుకోకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఆహార పదార్థాలపై ఈగలు క్రిములు వాలకుండా ఎప్పుడు మూతలు పెట్టి ఉంచుకోవాలని రాయపోల్ పి హెచ్ సి డాక్టర్ బల్ల మహారాజ్ తెలిపారు

### గ్రామాలలో పరిశుభ్రతతో వ్యాధులు దూరం

వర్షాకాలంలో పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులు దూరం చేసుకోవచ్చు. నివాసాలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాడకుండా చూసుకోవడంతో పాటు వేడి పదార్థాలు మాత్రమే తినాలి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటినినిల్వ



లేకుండా చర్యలు తీసుకోవాలి. అస్వస్థతకు గురైన వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలి రాయపోల్ పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ బల్ల మహారాజ్ పిహెచ్సి పరిధిలో ఉన్న సబ్ సెంటర్ లకు గ్రామ ప్రజలకు తెలిపారు

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**-సీఎం రేవంత్ రెడ్డి**
**- పటాన్ చెరు పాశం మైలారం పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సందర్శించిన సీఎం**
**- మృతుల కుటుంబాలకు రూ.1 కోటి, గాయపడ్డవారికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం**
**- పరిశ్రమల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా సమీక్షకు ఆదేశాలు**
**-ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి(జులై01):
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి ఫార్మా పరిశ్రమలో సోమవారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. కార్మికుల ప్రాణాలు బలిగొన్న ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సంఘటన స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించిన ఆయన, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.
సిగాచి పరిశ్రమను పరిశీలించిన అనంతరం సీఎం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా తప్పిదం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ప్రమాదం కారణాలపై లోతైన దర్యాప్తు

రాష్ట్రంలో ప్రమాదానాలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు, పరిశ్రమల్లో భద్రతా నిబంధనల అమలుపై అధ్యయనం చేయాలని కమిటీకి సూచించారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక వాడ లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు, మానవ వనరుల సన్నద్ధతపై అధికారుల బృందాలు లోతుగా తనిఖీలు చేయాలని సూచించారు.

### ఆర్థిక సాయం..

ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యంతో కలిసి రూ.1 కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు సీఎం ప్రకటించారు. అలాగే తీవ్రంగా గాయపడిన





వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల రూపాయల సాయం చేయనున్నట్లు తెలిపారు. తక్షణ సాయంగా మృతుల కుటుంబాలకు రూ.1 లక్ష, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సహాయాన్ని వారి కుటుంబాలకు అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

### వైద్య సేవలు, పిల్లల భవిష్యత్‌పై దృష్టి

ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు ఉచితంగా అందించనున్నామన్నారు అవసరమైతే ఇతర ప్రత్యేక ఆసుపత్రులకు తరలించే ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మృతుల మృతదేహాలను వారి స్వగ్రామాలకు ఉచితంగా తరలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు

పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని సీఎం స్పష్టం చేశారు. అక్కడ

### ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటున్నదని అధైర్య పడవద్దని వారికి భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ఐడీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి. ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ నాయకులు జగ్గా రెడ్డి,కాట శ్రీనివాస్ గౌడ్,నీలం మధు,గాలి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం దిశగా సమాయత్తం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యిందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనర చేస్తున్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

మొదటిపేజీ తరువాయి..



స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు.
ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.
దాదాపు అర్థ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

# అందరం కలిసికట్టుగా పనిచేద్దాం

మొదటిపేజీ తరువాయి..

రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967